ప్రజాశక్తి

గురువారం 26 అక్టోబర్ 2023 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



కుచ్చు తెగులు సోకిన మిరప తోట

కొంప ముంచిన 'కుచ్చు'

- తెగులుతో దెబ్బతిన్న మిర్చిపైరు
- నిలిచిన మొక్క పెరుగుదల
- పడిపోయిన దిగుబడి
- నష్టాల బాటలో రైతులు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

మిర్చి పంటకు కుచ్చు తెగులు సోకింది. దీంతో దిక్కుతోచక రైతులు కొట్టు మిట్టాడు తున్నారు. ఎలాగైనా పంటను కాపాడు కోవాలని వివిధ రకాల మందులను పిచికారీ చేస్తున్నారు. అయినప్పటికీ ఫలితం ఉండటం లేదు. పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతులు ఉక్కిరిబిక్కిరి..

మండలంలో ఖరీఫ్‌లో 1875 హెక్టార్లు మిర్చి సాగుచేశారు. అధికశాతం పంటకు కుచ్చు తెగులు సోకింది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల మధ్య అనేక కష్టనష్టాలకు ఓర్చి సాగు చేసిన మిరప పంటను తెగుళ్లు చుట్టుముట్టాయి. పురుగు మందులను పిచికారీ చేసి వివిధ రకాల తెగుళ్లను అధిగమించారు. అయితే కుచ్చుతెగులు మాత్రం నివారణ కాలేదు. ఇప్పటికే కొందరు రైతులు ఎకరానికి రూ.70 నుంచి రూ.80 వేల వరకూ ఖర్చు చేశారు. పెట్టుబడులు చివరి దశలో ఉన్న కాపు సమయంలో తెగులు సోకడంతో ఏపుగా పెరగాల్సిన చెట్లు, ఆకులు ముడుచుకుని ముద్దగా తయారవు తున్నాయి. తోటలు ఆకుపచ్చని రంగు నుంచి పసుపు వర్ణంలోకి మారుతున్నాయి. ప్రధానంగా మండల పరిధిలోని లేళ్లపల్లి, దువ్వలి, మిట్టపాలెం, రామసముద్రం, చెర్లోపల్లి, త్రిపురాంతకం, గణపవరం,ముడివేములు, మేడపి, సోమేపల్లి, కె. అన్నసముద్రం గ్రామాల్లో మిర్చి 2లో

అద్దెకు చేరి.. దుకాణం కైంకర్యం

- తల్లిపేరుతో నకిలీ హక్కుపత్రం
- గిఫ్టుగా రిజిస్ట్రేషన్
- ఇస్లాంపేట మెయిన్ రోడ్‌లో కొత్త తరహా నకిలీ భూబాగోతం
- న్యాయం కోరుతూ సిట్‌ను ఆశ్రయించిన బాధితులు

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ఇదో తరహా భూకైంకర్యం. అద్దెకు తీసుకున్న దుకాణాన్నే తనదంటూ నకిలీపత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకుని అసలు యజమానికే అడ్డం తిరిగిన ఓ ఘనుడి కథ ఇదీ. ఈఘటన ఒంగోలు పట్టణంలోని ఇస్లాంపేట మెయిన్ రోడ్‌లో చోటు చేసుకుంది. నకిలీపత్రాలతో భూములను కాసేస్తున్న ఉదంతాలపై ఏర్పాటైన సిట్‌ను బాధితులు ఆశ్రయించారు. న్యాయం చేయాలని కోరారు.

బాధితుడు పువ్వాడ వెంకటసుబ్బయ్యకు తన భార్య వెంకటధనలక్ష్మి పేరుతో ఇస్లాంపేట మెయిన్‌బజార్‌లో దుకాణ ఉంది. ఈ దుకాణం ఆమెకు తన భర్త ద్వారా వచ్చింది. ఆయనకు వారి తండ్రి నుంచి సంక్రమించింది. టౌన్ సర్వేనెంబరు 3/1లో సుమారు పదిగదుల స్థలం 1970లో కోర్టు పార్టీషన్ ఒఎస్ నెం.38/1970లో పువ్వాడ సంజీవయ్యకు వచ్చింది. ఆయన మరణ అనంతరం కుమారుడు వెంకటసుబ్బయ్యకు వచ్చింది.ఈ స్థలాన్ని ఆయన తన భార్య వెంకటధనలక్ష్మి పేరున 2021లో రిజిస్ట్రేషన్ చేశారు.



ఆక్రమణకు గురైన దుకాణం ఇదే..

డాక్యుమెంటు నెంబరు 11996/2021 గానమోదై ఉంది.దీనికి మున్సిపాల్టీ నుంచి పన్ను కూడా వేశారు.

అద్దెకు ఇవ్వడంతో ఎసరు వచ్చింది..

ఈ దుకాణాన్ని 2020 మేనెల 21న షేక్ రహంతుల్లా అనే వ్యక్తికి అద్దెకు ఇచ్చారు. అద్దె ఖరారు ఒప్పందం కూడా చేసుకున్నారు. మూడేళ్లకు రాసుకున్నారు. మొదట్లో అద్దె కూడా చెల్లించాడు. అయితే ప్రస్తుతం రహంతుల్లా కుమారుడు అజీజ్ దుకాణంలో ఉంటున్నారని బాధితుడు వెల్లడించారు. ఏడాది నుంచి బాడుగ ఇవ్వడంలేదని చెప్పారు. ఖాళీ చేయమంటే చేయడం లేదని వాపోయాడు. అదేమని అడిగితే ఆ స్థలం తమదేనంటూ అడ్డం తిరిగాడని బాధితుడి కథనం.

నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ వ్యవహారం

ఇక్కడ నకిలీ పత్రాలతో స్థలం కాజేసే వ్యవహారం గుట్టుగా నడిచింది. ఇదెలాగంటే అజీజ్ తన తల్లి గుల్జార్‌బేగం పేరుతో పూర్వీకుల నుంచి ఆస్తి సంక్రమిం చినట్లుగా ఓ విఆర్‌ఓ నుంచి పత్రం తీసుకున్నారు. ఆ పత్రం నకిలీదే. పత్రం జారీ చేసిన విఆర్‌ఓ ఆ పత్రాన్ని తాను ఇవ్వలేదని తర్వాత బాధితులకు లేఖ ఇచ్చారు. పూర్వీకుల నుంచి వచ్చినట్లుగా పుట్టించిన నకిలీహక్కు పత్రంతో తల్లి నుంచి కొడుక్కు గిఫ్టుగా అజీజ్ పేరుతో గతేడాది ఆగస్టు 29న రిజిస్ట్రర్ చేయించుకున్నాడు. దీంతో స్థలం వ్యవహారం వివాదంలో పడింది. బాధితులు దీన్ని రక్షించు కునేందుకు ఏడాది పడుతోన్న పాట్లు చెప్పేవి కావు. అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేకుండా పోయింది.ఎవరూ పట్టించు కోనందున కోర్టును ఆశ్రయించారు. అన్ని పత్రాలను పరిశీలించిన కోర్టు సిఎఫ్ఆర్ పద్ధతి ద్వారా ఒంగోలు టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఈఏడాది మే13న కేసు నమోదు చేయి ంచింది. ల్యాండ్ బింగుయాక్టు,చీటింగు యక్టులతోపాటు సెక్షన్ 149,468,471,464 సెక్షన్ల కింద కేసు నమోదైంది. పోలీసులు ఈ కేసును ఎటూ తేల్చలేదని బాధితుడు వెంకటసుబ్బయ్య వాపోతున్నాడు.

న్యాయం కోరుతూ సిట్‌కు ఫిర్యాదు ...

తన దుకాణాన్ని ఖాళీ చేయడం లేదని, అద్దె చెల్లించకుండా కబ్జా చేసిన అజీజ్‌పై చర్యలు తీసుకోవాలని బాధితుడు వెంకటసుబ్బయ్య సిట్ అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు.తన దుకాణం వద్దకు వెళితే దౌర్జన్యం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అన్ని ఆధారాలతో కూడిన పత్రాలను అందజేసినట్లు తెలిపాడు. సిట్ అధికారులు విచారణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు బాధితుడు చెప్పాడు.

'మాగాణి'లో నెర్రెలు.. రైతుకు గుబులు..

- ఎండుముఖం పట్టిన వరిపైరు
- నష్టాల బాటలో అన్నదాతలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

వర్షాభావంతో వరిపొలాలు నెర్రలిస్తున్నాయి. పంట కాలువల్లోనూ నీరు అడుగంటింది. దీంతో పైరును ఎలా కాపాడుకోవాలో అర్థం కాక రైతులు లబోదిబో మంటున్నారు.అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి పంటలను కాపాడుకు నేందుకు అవస్థలు పడుతున్నారు.

సాగర్ డ్యాములో నీరు ఉన్న నేపథ్యంలో గత జూన్7న కృష్ణా కాలువకు జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు నీటిని విడుదల చేశారు. వ్యవసాయ సీజన్‌లో మూడు పంటలకు సాగునీరిస్తామని రైతులు ధైర్యంగా పంటలసాగు చేసుకోవాలని ఆ సమయంలో ఆర్భాటంగా ప్రకటించారు. జూన్‌లో విడుదల చేసిన నీటితో మంచినీటి అవసరాల కోసం చెరువులు నింపారు. రైతులు పంటలు సాగు చేశారు. ఆ సమయంలో పంటలకు నీటి అవసరం లేక లేని కారణంగా కాలువలకు విడుదల చేసిన నీరు వృథా అయ్యింది. అనంతరం ఆగస్టు నుంచి వర్షాలు సక్రమంగా పడలేదు. వర్షాభావం కారణంగా శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లో నీరు అడుగంటింది.

వ్యవసాయమే జీవనాధారమైన రైతులు వరి సాగు చేపట్టారు.ప్రస్తుతం వరి పొట్టదశలో ఉంది. గత 20 రోజులుగా పంట కాలువలకు నీరు రావడంలేదు. ప్రకాశం బ్యారేజి నుంచి సీతానగరం వద్ద కృష్ణా కాలువ ద్వారా దిగువ ప్రాంత భూములకు సాగునీరు అందాలంటే 9 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేయాల్సి ఉంది. 3వేల క్యూసెక్కుల నీరు కూడా ఎగువ నుంచి రావడం లేదు. మూడు పంటలకు నీరిస్తామని చెప్పారే తప్ప వర్షాలు పడక జలాశయాలు నిండని పరిస్థితుల్లో ప్రత్యాన్యాయ చర్యలు గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. గోదావరిపై నిర్మించిన పట్టిసీమ నుంచి పూర్తి స్థాయిలో పంపులు ఆడించడం ద్వారా ప్రకాశం బ్యారేజికి నీటిని తెపించవచ్చు. పులిచింతల నుంచి కూడా సాగునీటిని రప్పించాల్సి ఉంది. కష్ణ పశ్చిమ డెల్టా పరిధిలో కృష్ణాకాలువ, కొమ్మమూరు కాలువ ద్వారా వచ్చిన సాగునీటితో బాపట్ల జిల్లాలోని వేమూరు, రేపల్లే నియోజకవర్గాల పరిధిలో రైతులు ఖరీఫ్‌లో వరి 2లో



నెర్రెలిచ్చిన వరి పొలం

'మాగాణి'లో నెర్రెలు.. రైతుకు గుబులు..

(మొదటిపేజీ తరువాయి)

సాగు చేపట్టారు. బాపట్ల, చీరాల ప్రాంతంలో కొంత మేర వరి సాగు సాగు చేశారు. కొమ్మమూరు కాలువ ద్వారా పైర్లకు కావాల్సిన మేర సాగునీరు విడుదల అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో దాదాపు లక్షన్నర ఎకరాల్లో పొట్టదశలో వరి ఎండుముఖం పడుతుంది. చిరుపొట్ట,కంకి పట్టే దశలో ఉన్న వరి పైరుకు నీరందక పోతే తాలుకంకెలు వచ్చే అవకాశం ఉంది. పరిస్థితులు ఇలానే కొనసాగితే వరి పూర్తి ఎండిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

కృష్ణా పశ్చిమ డెల్టాలో దాదాపు 2.80 లక్షల ఎకరాల్లో వరిసాగు చేశారు. ఖరీఫ్‌లో ఆలస్యంగా వరిసాగు చేపట్టే రైతులు దాదాపు 60 వేల ఎకరాల్లో సాగు విరమించుకున్నారు. నారు మడులను సైతం దున్నేశారు. గతంలో కాలువ చివరి భూములకు నీరందని పరిస్థితులున్నాయి. రోజు రోజూకు కొమ్మమూరులో నీటి మట్టం తగ్గడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. రోడ్లపై కొచ్చి ఆందోళన చేస్తున్నారు. నీటిపారుదల శాఖ కార్యాలయాలను ముట్టడిస్తున్నారు. వర్షాలు పడక పోతే ఇప్పుడున్న కొద్దిపాటి నీరు కూడా పంట పొలాలకు చేరే పరిస్థితి లేదు. ఈ పాటికే రైతులు వ్యయం కోర్చి ఆయిల్ ఇంజన్ల ద్వారా నీరు ఎత్తిపోస్తున్నారు.

నీరు లేక పోవ్వడంతో మాగాణి భూములు నెర్రలిస్తున్నాయి. దీంతో పంటలు ఎలా కాపాడుకోవాలో అర్థం కాక రైతులు ఆవేదనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వారబంది విధానాన్ని అమలు చేయాల్సి ఉంది. కాలువలపై ప్రత్యేక బృందాలను నియమించి పోలీసుల సహాయంలో వరిపైరుకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

కొంప ముంచిన 'కుచ్చు'

(మొదటి పేజీ తరువాయి)

పంటకు కుచ్చుతెగులు సోకింది. పంట కళ్లముందే పంటలు దెబ్బతింటుండటంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది.

మందులు కొట్టినా ఫలితం లేదు

మన్నువ వెంకటేశ్వర్లు, రైతు, ఒడ్డుపాలెం.

మూడు ఎకరాలలో మిర్చి పంట సాగు చేశా. ఇప్పటికి సుమారు 10 సార్లు మందులు కొట్టా. అనేక రకాల మందులు వినియోగించినా ఫలితం లేదు. కుచ్చు తెగులుతో పూర్తిగా నష్టపోతున్నా. ఎకారానికి రూ. 50 వేల వరకూ ఖర్చు చేశా. పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదు.

ముందే జాగ్రత్తలు తీసుకోవాలి

పల్లకి ఆదిరెడ్డి, ఉద్యాన శాఖాధికారి, యర్రగొండపాలెం

కుచ్చు తెగులు నివారణకు ముందు నుంచే చర్యలు తీసుకోవాలి. ఈ తెగులు ఒక మొక్క నుంచి మరో మొక్కకు వేగంగా వ్యాపిస్తుంది. వేప నూనె వాడుతూ, రసం పీల్చే పురుగు. తెల్లదోమల నివారణకు ఎస్టామిఫ్రైడ్, కాన్ఫిడార్, రీజెంట్ మందులను వినియోగించాలన్నారు. ఎకరానికి 20 పసుపు రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేయాలి.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం.211/2022

యన్నం లక్ష్మిరెడ్డి ......వాది

వర్సెస్

వర్రా బ్రహ్మయ్య ...... ప్రతివాది

టు,
వర్రా బ్రహ్మయ్య తండ్రి నరసింహులు,
30సంగలు, హిందు,వ్యాపారం,
బురుజుపల్లి గ్రామం, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది నీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ నిమిత్తము వగైరాలు రాగోరి దావాను దాఖలు చేసి యున్నాడు. సదరు దావాలో నీకేమైన ఆక్షేపణలువున్న యెడల నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది:01.11.2023న ఉదయం 10:30 గంటలకు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనిచో నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం : గిద్దలూరు — శ్రీ ఎస్.వి.నాగేంద్రబాబు
తేది:25.10.2023 — వాదిపరం అడ్వకేట్,
గిద్దలూరు.
సెల్ నెం.9866802375

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 294/2023

వితా వెంకట సుబ్బ రవికుమార్ ..వాది

ఎదిరి

శివపురం సురేష్ ..ప్రతివాది

టు,
ప్రతివాది చిరునామా
శివపురం సురేష్ తండ్రి వెంకటేశ్వర్లు,
డోర్ నెం 1-3-13/4, నటరాజ్ థియేటర్ వీధి,
గిద్దలూరు పోస్టు, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో దావా పరిహారం కోరుతూ వాది నీపై దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు తేదీ 15-11-2023 కి వాయిదా వేసి యున్నారు. కావున పై తేదీన ఉదయం 10-30 నిమిషాలకి పై కోర్టు వారి ఎదుట హాజరై నీకు ఆక్షేపణలు వున్నట్లయితే తెలుపుకునేది. లేనిచో దావానీ పరోక్షమందు తీర్మాణించబడునని ఇందుమూలముగా తెలుపడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 23-10-2023 — ఇట్లు
శివపురం విజయ భాస్కరరావు,
అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9866391691

CHANGE OF NAME

I, **EDARA SOWJANYA,** W/o. Jonnalagadda Murali krishna Chowdary (Old Name), resident of Flat No. 202, Siri Venkata Nivasam, Lake view road, Rajiv Nagar, Ongole, Prakasam District- A.P., I have changed my name to **JONNALAGADDA SOWJANYA** W/o. Jonnalagadda Murali krishna Chowdary (New Name), Hence forth I will be known as **JONNALAGADDA SOWJANYA** applicable for all purposes

---

CHANGE OF NAME

I, **J MURALI KRISHNA CHOWDARY,** S/o. Satyanarayana (Old Name), resident of Flat No. 202, Siri Venkata Nivasam, Lake view road, Rajiv Nagar, Ongole, Prakasam District- A.P., I have changed my name to **JONNALAGADDA MURALI KRISHNA CHOWDARY** S/o. Satyanarayana (New Name), Hence forth I will be known as **JONNALAGADDA MURALI KRISHNA CHOWDARY** applicable for all purposes

---

Notice Under Order 5 Rule 1 & 5 of CPC

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 167/2021

నంబూరి రోశయ్య – వాది

Vs

చెన్నిపాటి శివకుమారి ఉరఫ్ కుమారి, వగైరా – ప్రతివాదులు

To,
D2) **చెన్నిపాటి సునీల్** వురఫ్ **సునీల్ కుమార్,** తండ్రి లేట్ **చెన్నిపాటి మాలకొండయ్య,** డోరు నెం.2-41, తూర్పు బజార్, చిర్రికూరపాడు గ్రామం & పోస్టు, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా.
D3) **చెన్నిపాటి సుధీర్** వురఫ్ **సుధీర్ కుమార్,** తండ్రి లేట్ **చెన్నిపాటి మాలకొండయ్య,** డోరు నెం.2-41, తూర్పు బజార్, చిర్రికూరపాడు గ్రామం & పోస్టు, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు వ్యవహారములోని వాదికి మీ నాన్న గారైన లేట్ చెన్నిపాటి మాలకొండయ్య అను వారు జీవించి ఉండగా బాకీచేసి ప్రామిసరీ నోటును వ్రాయించి ఇచ్చియుండి దరిమిళా తీర్చకుండా చనిపోయిన దరిమిళా వారి వారసులైన మీపై కేసువేసి సదరు ప్రామిసరీనోటు బాకీ రాబట్టుకొనుటకు గాను పైకేసును దాఖలు పరచియుండి దరిమిళా పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ సదరు నోటీసులు మీకు చేరనందున, పై కోర్టు వారు మీకు నోటీసు ఈ పేపరు ప్రకటన ద్వారా జారీ చేయ్యమని తెల్పుతూ సదరు కేసును **తేది: 18-12-2023 నకు** వాయిదా వేసియున్నారు. కావున మీరు **తేది: 18-12-2023** న **ఉదయం గం|| 10.30 నిముషములకు** మీరు స్వయంగా కానీ లేక మీ తరపు న్యాయవాది ద్వారా కానీ పై కోర్టు వారియెదుట హాజరుపడి మీరు తెల్పుకోవలసిన ఆక్షేపణలు తెల్పుకోగలరు. లేనియెడల పై వాజ్యము మీ పరోక్షమున తీర్మానించదరని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

//పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు//

ఇట్లు
షేక్.మస్తాన్ వలి, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
వాది తరపు న్యాయవాది, కందుకూరు.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No : 48/2023

in

OS No : 83/2016

చిల్లర వెంకట సుబ్బారావు .... డిక్రిహోల్డర్

మరియు

నల్లూరి అన్నపూర్ణ ... జడ్జిమెంటు డెటార్

ప్రకటన

To
The JDR
నల్లూరి అన్నపూర్ణ, భర్త వెంకట్రావు
డోర్ నెంబర్4-107, కరవది గ్రామం,ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇపి లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ ముట్టనందున మీ నోటీసు నిమిత్తం వాయిదా తేదీ31.10.2023 న అయి ఉన్నది సదరు తేది: 31-10-2023న ఉదయం 10:30కి పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరుపడి మీ ఆక్షేపణలు తెలియజేయగలరు లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానం చేయబడునని తెలియజేయ డమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
ఎం.గంగాధరరావు
కె.శివప్రసాదరావు
డి.హెచ్.అర్ తరపున అడ్వకేట్స్,
ఒంగోలు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO: 746/2023

IN

O.S.NO 294/2023

వితా వెంకట సుబ్బరవికుమార్ .. పిటిషనరు/వాది

ఎదిరి

శివపురం సురేష్ .. రెస్పాండెంట్/ప్రతివాది

టు,
రెస్పాండెంట్ / ప్రతివాది చిరునామా
శివపురం సురేష్ తండ్రి వెంకటేశ్వర్లు,
డోర్ నెం 1-3-13/4, నటరాజ్ థియేటర్ వీధి,
గిద్దలూరు పోస్టు, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటిషన్ లో పిటిషన్ తాలూకు పరిహారం కోరుతూ పిటిషనరు నీపై పిటిషన్ దాఖలు చేసియున్నాడు. సదరు పిటిషన్‌లో నీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు తేదీ 15-11-2023 కి వాయిదా వేసి యున్నారు. కావున పై తేదీన ఉదయం 10-30 నిమిషాలకి పై కోర్టు వారి ఎదుట హాజరై నీకు ఆక్షేపణలు వున్నట్లయితే తెలుపుకునేది. లేనిచో పిటిషన్ నీ పరోక్షమందు తీర్మాణించబడునని ఇందుమూలముగా తెలుపడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 23-10-2023 — ఇట్లు
శివపురం విజయ భాస్కరరావు,
అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశంజిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9866391691

నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లాజడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.58/2016

ఇన్

ఓ.ఎస్.143/2012

దగ్గుల శివశంకరరెడ్డి Died his LRs
2) దగ్గుల గౌరి రజని
3) దగ్గుల లక్ష్మి చరిత
4) దగ్గుల లక్ష్మి రేష్మిత .... పిటీషనర్లు

వర్సెస్

పంటా రమణమ్మ అలియాస్ లక్ష్మి రమణమ్మ ... రెస్పాండెంట్

రెస్పాండెంట్
పంటా రమణమ్మ అలియాస్ లక్ష్మి రమణమ్మ
భర్త: సుబ్బారావు, వయసు: 39 సం||లు, హిందూ, వ్యాపారం, నివాసం: ఇంటి నెం: 1-203-డి-95-147, 1వ వార్డు, మార్కాపురం.

పై నెంబరు దావాను 30-03-2015 వ తేదీన డిస్మిస్ చేసిన డిఫాల్ట్ ఆర్డర్‌ను Set A Saide చేసి దావాను Restoration చేయమని పిటీషనర్లు సిపిసి ఆర్డర్ 9 రూల్ ప్రకారం పై నెంబరు పిటీషన్‌ను దాఖలు చేసినందున నీకు ఇందు విషయమై చాలా పర్యాయములు నోటీసులు పంపగా అవి నీకు ముట్టని కారణం చేత పేపరు నోటీసు ద్వారా నీకు తెలియునది ఏమనగా 28-11-2023వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకోవలసినది. లేనియెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడును.

// కోర్టు వారి అనుమతితో //

మార్కాపురం — వి.శ్రీనివాసరావు
వాయిదా: 28-11-2023 — పిటీషనర్ల తరపు
అడ్వకేట్

నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లాజడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.61/2016

ఇన్

ఓ.ఎస్.143/2012

దగ్గుల శివశంకరరెడ్డి Died his LRs
2) దగ్గుల గౌరి రజని
3) దగ్గుల లక్ష్మి చరిత
4) దగ్గుల లక్ష్మి రేష్మిత ..... పిటీషనర్లు

వర్సెస్

పంటా రమణమ్మ అలియాస్ లక్ష్మి రమణమ్మ ... రెస్పాండెంట్

రెస్పాండెంట్
పంటా రమణమ్మ అలియాస్ లక్ష్మి రమణమ్మ
భర్త: సుబ్బారావు, వయసు: 39 సం||లు, హిందూ, వ్యాపారం, నివాసం: ఇంటి నెం: 1-203-డి-95-147, 1వ వార్డు, మార్కాపురం.

పై నెంబరు దావాను 30-03-2015వ తేదీన డిస్మిస్ చేసిన డిఫాల్ట్ ఆర్డర్‌ను SetASaide చేసి, దావాను Restoration చేయమని పిటీషనర్లు సిపిసి ఆర్డర్ 9 రూల్ 9 ప్రకారం పై నెంబరు పిటీషన్‌ను దాఖలు చేసినందున ఇందు విషయమై నీకు చాలా పర్యాయములు నోటీసులు పంపగా అవి నీకు ముట్టని కారణం చేత పేపరు నోటీసు ద్వారా నీకు తెలియునది ఏమనగా 28-11-2023వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టు లో స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసు కోవలసినది. లేనియెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

మార్కాపురం — వి.శ్రీనివాసరావు
వాయిదా: 28-11-2023 — పిటీషనర్ల తరపు
అడ్వకేట్

నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లాజడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.60/2016

ఇన్

ఓ.ఎస్.143/2012

దగ్గుల శివశంకరరెడ్డి Died his LRs
2) దగ్గుల గౌరి రజని
3) దగ్గుల లక్ష్మి చరిత
4) దగ్గుల లక్ష్మి రేష్మిత ..... పిటీషనర్లు

వర్సెస్

పంటా రమణమ్మ అలియాస్ లక్ష్మి రమణమ్మ ... రెస్పాండెంట్

రెస్పాండెంట్
పంటా రమణమ్మ అలియాస్ లక్ష్మి రమణమ్మ
భర్త: సుబ్బారావు, వయసు: 39 సం||లు, హిందూ, వ్యాపారం, నివాసం: ఇంటి నెం: 1-203-డి-95-147, 1వ వార్డు, మార్కాపురం.

పై నెంబరు దావాలోని 1వ ప్రతివాది దగ్గుల శివశంకరరెడ్డి చనిపోయినందున ఎల్ఆర్ పిటీషను వెంట Abatement ఆర్డర్ తేదీ 30-03-2015ను Set A Saide చేయమని కోరుతూ పిటీషనర్లు పై నెంబరు (ఆర్డర్ 22 రూల్ 9 సిపిసి) పిటీషన్‌ను దాఖలు చేసినందున ఇందు విషయమై నీకు చాలా పర్యాయములు నోటీసులు పంపగా అవి ముట్టని కారణం చేత పేపరు నోటీసు ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 28-11-2023వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసు కొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

మార్కాపురం — వి.శ్రీనివాసరావు
వాయిదా: 28-11-2023 — పిటీషనర్ల తరపు
అడ్వకేట్

నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లాజడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.59/2016

ఇన్

ఓ.ఎస్.143/2012

1) దగ్గుల శివశంకరరెడ్డి Died his LRs
2) దగ్గుల గౌరి రజని
3) దగ్గుల లక్ష్మి చరిత
4) దగ్గుల లక్ష్మి రేష్మిత .... పిటీషనర్లు

వర్సెస్

పంటా రమణమ్మ అలియాస్ లక్ష్మి రమణమ్మ .... రెస్పాండెంట్

రెస్పాండెంట్
పంటా రమణమ్మ అలియాస్ లక్ష్మి రమణమ్మ
భర్త: సుబ్బారావు, వయసు: 39 సం||లు, హిందూ, వ్యాపారం, నివాసం: ఇంటి నెం: 1-203-డి-95-147, 1వ వార్డు, మార్కాపురం.

పై నెంబరు దావాలోని 1వ ప్రతివాది దగ్గుల శివశంకరరెడ్డి చనిపోయినందున ఎల్ఆర్ పిటీషను మరియు Abatement Set A Saide పిటీషను దాఖలు చేయుటలో జరిగిన 288 రోజుల ఆలస్యమును మన్నించమని కోరుతూ సెక్షన్ 5 ఆఫ్ ది లిమిటేషన్ యాక్ట్ ప్రకారం పై నెంబరు పిటీషన్‌ను పిటీషనర్లు దాఖలు చేసినందున ఇందు విషయమై నీకు చాలా పర్యాయములు నోటీసులు పంపగా అవి ముట్టని కారణం చేత పేపరు నోటీసు ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 28-11-2023వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

మార్కాపురం — వి.శ్రీనివాసరావు
వాయిదా: 28-11-2023 — పిటీషనర్ల తరపు
అడ్వకేట్

కనిపించని వానజాడ

- ఎండుతున్న పైర్లు
- ఆందోళనలో అన్నదాత

ప్రజాశక్తి-కురిచేడు

పంటల్ని కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. అసలే ఖరీఫ్‌లో సరైన వర్షాలు పడక సాగు ఆలస్యమైంది. రబీ సీజన్ ప్రారంభమైనా వాన జాడ కనుచూపు మేరలో కనిపించడం లేదు. వేసిన పంటలు ఎండు ముఖం పడుతుండటంతో ఎలాగైనా పంటల్ని కాపాడుకొనేందుకు రైతులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. కురిచేడు మండలంలో మొత్తం 10,132 హెక్టార్లలో వివిధ రకాల పంటల్ని సాగు చేశారు. 6,091 హెక్టార్లో కంది పంట సాగు చేయగా 1,365 హెక్టార్లలో పత్తి, 1,089 హెక్టార్లలో మిర్చి, 1,134 హెక్టార్లలో పొగాకు పంటలు సాగు చేశారు. సరైన వర్షాలు లేక, వేసిన పంట ఎదుగుదలకు రాక రైతులు దిగులు చెందుతున్నారు. కురిచేడు, బోధనంపాడు, అలవల పాడుకు చెందిన రైతులు తమ పంటల్ని కాపాడుకునేందుకు నాగార్జున సాగర్ కాలువ నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని తోలి పైర్లను కాపాడుకుంటున్నారు. ఆర్థికంగా అదనంగా భారమైనా ఎండుతున్న పంటల్ని వదిలివేయలేక ఖర్చుకు వెనుకాడకుండా పంటలను నీటితో తడుపుతున్నారు. నమశ్శివాయపురం అగ్రహారానికి చెందిన రామిరెడ్డి కురిచేడులో రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. సాగర్ కాలువలో నీరు తగ్గుముఖం పడుతుందని గ్రహించాడు. మరో పక్క వేసిన పొగాకు పంట ఎండుముఖం పట్టడంతో ట్రాక్టర్లను అద్దెకు తీసుకొని నీటితో పంటను తడుపుతున్నారు. రెండెకరాలకు సుమారు 82 ట్యాంకర్లతో పంటను తడిపినట్లు వివరించారు. ఇద్దరు కూలీలను ఉపయోగించి నీటిని ఉపయోగించగా మొత్తం రూ.50 వేల వరకు ఒక తడి నీటి ఖర్చు అయినట్లు వివరించారు. పంటను ఎలాగైనా కాపాడుకోవాలనే ఉద్దేశంతో తన కూతురు, తాను కష్టపడుతున్నట్లు వివరించారు.



ట్యాంకరుతో పంటకు నీరు పెడుతున్న రైతు రామిరెడ్డి



ట్యాంకరు ద్వారా నీరు పెట్టిన పొగాకు పంట

తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తే చర్యలు

సిఐ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-వెలిగండ్ల

సోషల్ మీడియాలో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం ద్వారా గ్రామాల్లోని ప్రజల మధ్యన విద్వేషాలను రెచ్చగొడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీనివాసరావు హెచ్చరించారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో 2018వ సంవత్సరంలో మండలంలోని గణేశుని కండ్రిక గ్రామంలో రెండు సామాజిక వర్గాల మధ్య అవగాహన లోపం కారణంగా చిన్నపాటి సంఘటన చోటు చేసుకుంది. ఆ సంఘటనపై విచారణ చేపట్టిన అప్పటి అధికారులు గ్రామస్తులకు కౌన్సెలింగ్ ఇచ్చి ఇరువర్గాలను ఏకతాటిపైకి తీసుకొచ్చారు. అప్పటి నుంచి ఆ గ్రామంలో ఇప్పటివరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. ఇరు వర్గాలు కలసి ఉంటూ గ్రామంలో అన్ని కార్యక్రమాలు, పండుగలు ఒకటిగా నిర్వహించుకుంటు న్నారు. కానీ అప్పుడు చోటుచేసుకున్న సంఘటనను ఇటీవల కాలంలో జరిగినట్లుగా చిత్రీకరించి సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేస్తూ మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని సిఐ అన్నారు. ఇటువంటి పనులు మంచిది కాదన్నారు. ఈ సంఘటనకు కారణమైన వారిని గుర్తించి వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం: వరికూటి

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రభుత్వ అధికారులంతా మీ సేవ కోసం మీ గ్రామానికి వచ్చారు. మీకు అవసరమైన ప్రభుత్వ పనులన్నీ మీ వద్దకే వచ్చి చేస్తున్నారు. ఇది కదా గ్రామ స్వరాజ్యం అంటే.. అని కొండపి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు అన్నారు. బుధవారం మండలంలోని అనంతవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ అనంతవరం గ్రామంలో సచివాలయంతో పాటు ప్రభుత్వ శాఖల భవనాలన్నీ ఒకే చోట నిర్మించడం అభినందనీయమన్నారు. గతంలో మాదిరిగా గ్రామీణ ప్రజలు మండల కేంద్రాలకు వెళ్లనవసరం లేకుండా మీకు అవసరమైన సంక్షేమ పథకాల పనులన్నీ మీ వద్దకే వచ్చేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారని చెప్పారు. మీకు ఎలాంటి చిన్న జబ్బు చేసినా సంబంధిత వైద్యాధికారులు మీ ఊరులోనే చికిత్స చేసేలా జగనన్న ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అశోక్‌బాబు సూచించారు. బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 303 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను 8 మందిని గుర్తించి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పలపాటి శివరామరాజు, ఎంపీడీఓ పి రత్నజ్యోతి, వైసీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షులు చింతపల్లి హరిబాబు, మండల వైసీపీ అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, పిహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ జి బాలాజీ, అశోక్, డాక్టర్ షేక్ రెహానా, సిహెచ్‌ఓ డి మాతయ్య, సీనియర్ నాయకులు ఏవిఎస్ రాజు, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉప్పలపాటి సుబ్బరాజు, సొసైటీ డైరెక్టర్ ఉప్పలపాటి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి జేవి శ్రీనివాసరెడ్డి, విఆర్‌ఒ ప్రసాద్, ఎంపీటీసీ కసుకుర్తి కోటేశ్వరరావు, శారీమందిర్ వెంకటేశ్వర్లు, జిల్లా చంద్రశేఖర్, గుంతోటి శ్రీను, మెండా శ్రీను, రాజు, వేణు, కన్నా వెంకట్రావు, అంగన్‌వాడీ, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చీమకుర్తి: మండల పరిధిలోని పులికొండ సచివాలయ వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి మూర్తి, సచివాలయ కన్వీనర్, వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, ప్రెసిడెంట్ మక్కెన రాజేంద్ర కుమార్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శింగరాయకొండ: శింగరాయకొండ మండలం పాత శింగరాయకొండ గ్రామ పంచాయతీలో బుధవారం నాడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామీణ ప్రాంత ప్రజలకు వరమని అన్నారు. కార్పొరేట్ వైద్యాన్ని గ్రామస్థాయిలో సచివాలయాలకు తీసుకొచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వల్లూరు రాజ్యలక్ష్మి డాక్టర్ చైతన్యకృష్ణ, ఈఓఆర్‌డి సుధాకర్, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలి బుజ్జి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వైద్య శిబిరంలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహారాన్ని అందరికీ అందించారు.

దర్శి: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం ఉపయోగించుకోవాలని మండలంలోని దేవవరం గ్రామ ఎంపీటీసీ మాదాసు రంగనాయకమ్మ అన్నారు. బుధవారం మండలంలోని దేవవరం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని, దీనిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కిరణ్మయి, పంచాయతీ కార్యదర్శి కృష్ణారెడ్డి, వీఆర్వో మురళి, గ్రామస్తులు పాల్గొన్నారు.



అనంతవరం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో..



సమావేశంలో మాట్లాడుతున్న జయంతిబాబు

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఖండించండి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దాడులను ఖండించాలని రైతు, కౌలు రైతు సంఘాల జిల్లా నాయకులు జె జయంతిబాబు, ఎస్‌కె మాబు అన్నారు. బుధవారం అమ్మనబ్రోలులో పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతూ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సయ్యద్ ముజీప్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా అండతో ఇజ్రాయిల్ ఒకప్పుడు ఆశ్రయం కల్పించిన పాలస్తీనా ప్రజలపై కనికరం లేకుండా విరుచుకుపడుతోందని విమర్శించారు. సోమవారం ఒక్కరోజే 700 మంది పాలస్తీనీయులను పొట్టన పెట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇజ్రాయిల్ బాంబుదాడుల్లో 18వేల మందికి పైగా గాయపడ్డారని, చిన్నారులతో సహా అనేకమంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పది లక్షల మంది శరణార్థులుగా మారారని అన్నారు. వేలాది భవనాలు నేలమట్టమయ్యాయి. ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలు లేక చిన్నారులు, రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజలు, అధికారులు దయనీయస్థితిలో వేడుకుంటున్నా ఇజ్రాయిల్ కనికరించడంలేదని పేర్కొన్నారు. ఇంధన ట్యాంకులు ఆసుపత్రులకు చేరకుండా సరిహద్దు ప్రాంతాల్లోనే నిలుపుదల చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. హమాస్ ప్రతిఘటనా దాడిని సాకుగా చూపి ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజలపై దాడులకు పూనుకోవడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఇటువంటి చర్యలను ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఖండించాలని, పాలస్తీనా ప్రజలకు మద్దతుగా నిలిచి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తార్, సింగమనేని కృష్ణమూర్తి, కాట్రగడ్డ శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఉజ్వల యోజనకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-పొదిలి

తెల్లరేషన్ కార్డు (బియ్యం కార్డ్) కలిగి ఇప్పటికీ గాస్ కనెక్షన్ లేని కుటుంబాల కోసం 'ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం' కింద మహిళలు ఉచిత కొత్త గ్యాస్ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకోవాలని స్థానిక ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ కరుణ గ్యాస్ యాజమాన్యం తెలిపారు. ఈ పథకంలో ప్రభుత్వం చేసిన మార్పులను లబ్ధిదారులు గమనించాలని కోరారు. గతంలో మాదిరిగా కుల ధృవీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాల అవసరం లేకుండా కేవలం తెల్లరేషన్ కార్డు (బియ్యం కార్డు) కలిగిన కుటుంబంలోని మహిళలు ఏ కులం వారైనా, ఏ వర్గం వారైనా అర్హులని అన్నారు. ఇందుకు కావలసిన పత్రాలు 1. తెల్ల రేషన్ కార్డు, 2. తెల్ల రేషన్ కార్డులో నమోదై ఉన్న సభ్యులందరి ఆధార్ కార్డు జెరాక్స్ కాపీలు, 3. లబ్ధిదారుని ఆధార్ కార్డ్, 4. బ్యాంక్ పాస్ బుక్ కాపీ, 5. లబ్ధిదారుని లేక కుటుంబ సభ్యుల మొబైల్ నంబర్. 6. మూడు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో అర్హత కలిగిన మహిళలు తమ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. ఆ వెంటనే ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వ తనిఖీకి పంపి వారి చేత ఆమోదించబడిన లబ్ధిదారులకు ఉచితంగా కొత్త గ్యాస్ కనెక్షన్లు ఇస్తామని కరుణ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వారు తెలిపారు. పరిమిత సంఖ్యలోనే ఉచిత కనెక్షన్స్ అందుబాటులో ఉన్నందున కావలసినవారు తమ కార్యాలయంలో అప్లికేషన్ నమోదు చేసుకుంటే ముందు వచ్చిన వారికి ముందుగా కనెక్షన్స్ మంజూరు చేయిస్తామని తెలిపారు.



పమాదంలో కాలిపోయిన పూరిగుడిసె

గ్యాస్ సిలిండర్ పేలి పూరిగుడిసె దగ్ధం

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక పిడతలపూడి బజారులోని మూడో లైనులో దేవరకొండ వెంకాయమ్మ పూరిగుడిసెలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి గుడిసె పూర్తిగా దగ్ధమైంది. అందిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం దేవరకొండ వెంకాయమ్మ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి, గుడిసె అంటుకుంది. మంటలు పక్కనున్న దేవరకొండ అంజమ్మ గుడిసెకు కూడా వ్యాపించాయి. ప్రమాదంలో రెండు గుడిసెలు దగ్ధమయ్యాయి. స్థానికులు మంటలను ఆర్పివేశారు. ప్రమాదంలో దాదాపు రూ.2 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు స్థానికులు చెబుతున్నారు.

శుభకార్యాల్లో ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలంలో బుధవారం కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ శుభకార్యాలలో పాల్గొన్నారు. పెదకనుమల్లకు చెందిన చల్లా వెంకటేశ్వర్లు గృహ ప్రవేశానికి హాజరై అక్కడ సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్నారు. పాత శింగరాయకొండ పంచాయతీలు అయ్యప్ప నగర్‌లో నక్క కార్తీక్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మూలగుంటపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గుదే వెంకటేశ్వర్లు మనమరాళ్ల ఓణీల ఫంక్షన్‌కు కాకతీయ ఫంక్షన్ హాల్‌కు హాజరై అక్కడ చిన్నారులను ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేల్పుల సింగయ్య, చీమకుర్తి కృష్ణ, మందలపు గాంధీ చౌదరి మించల బ్రహ్మయ్య, నక్క బ్రహ్మేశ్వరరావు, గాలి హరిబాబు, బైరపునేని మోహన్‌రావు, టిడిపి నాయకులు హాజరయ్యారు.


ఏకలవ్య విగ్రహావిష్కరణ చేస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

వెల్లటూరులో 'ఏకలవ్య' విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు గ్రామంలో లాక్ సెంటర్లో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏకలవ్య విగ్రహాన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మెరుగ నాగార్జున బుధవారం ఆవిష్కరించారు. సభకు సర్పంచ్ చౌటూరి లక్ష్మి అధ్యక్షత వహించారు. సభలో మంత్రి నాగార్జున మాట్లాడుతూ తన స్వగ్రామమైన వెల్లటూరులో ఏకలవ్య విగ్రహం ఏర్పాటు చేయడం గర్వ కారణం అన్నారు. విగ్రహం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులను మంత్రి అభినందించారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, ఎంపీపీ డివి లలిత కుమారి, నాయకులు జి సునీల్, ఏకలవ్య కమిటీ సభ్యులు ఉన్నారు.



సభలో మాట్లాడుతున్న రిటైర్డు కలెక్టర్ విజయ్‌కుమార్

బానిస సంకెళ్ల విముక్తి కోసమే..

ప్రజాశక్తి - చీరాల

పేదలపై దోపిడీని ఎండగడుతూ పేదల ఐక్యత కోసమే తాను ముందుకు వచ్చానని ఉమ్మడి ప్రకాశం మాజీ కలెక్టర్ విజయ్ కుమార్ అన్నారు. పాదయాత్ర చీరాల గడియారం సెంటర్‌కు చేరుకుంది. వేటపాలెంలో యాత్ర ఆర్గనైజింగ్ యువకులపై ఆయన చేయి చేసుకోవడం అందరినీ విస్మయపర్చింది. ఏర్పాట్లపై తన సహనాన్ని కోల్పోయి పెద్దగా కేకలు వేస్తూ యువకులపై విరుచుకుపడ్డారు. తమ వారేననే స్వతంత్రతతో అలా జరిగి ఉంటుందని తేలికగా తీసుకున్నారు.


ఎరువుల దుకాణం ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ సత్యప్రసాద్

ఎమ్మెల్యే సత్యప్రసాద్ పరామర్శ

ప్రజాశక్తి-రేపల్లె

ఇటీవల పట్టణంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన శారద ఐటిఐ విద్యాసంస్థల వ్యవస్థాపకులు బడుగు వెంకట నారాయణను ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ బుధవారం పరామర్శించారు. బేతపూడి గ్రామానికి చెందిన గొర్రెపాటి ప్రసాద్ కుమార్తె యశస్వి వివాహానికి హాజరయ్యారు. వివాహ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని కామరాజుగడ్డ నార్త్ గ్రామంలో లుక్కా వెంకటేశ్వరరావు ఫెర్టిలైజర్స్ షాపును ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, తాత ఏడుకొండలు, ధర్మ తేజ, రవి, దండమూడి ధరణి కుమార్, లుక్కా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బిఎస్‌పి ఇన్‌ఛార్జి నగేష్ మృతి

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్


నగేష్‌కు నివాళి అర్పిస్తున్న నరసయ్య

బిఎస్‌పి నియోజక వర్గ ఇంచార్జి చుండూరు నగేష్ బాబు బుధవారం వేకువజామున గుండెపోటుతో మృతి చెందారు. నగేష్ మృతదేహానికి బిఎస్‌పి బాపట్ల జిల్లా అధ్యక్షుడు బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య మాదిగ, కో-కన్వీనర్ పల్లెపోగు నాని మాదిగ, ఎంఆర్‌పిఎస్ కో- కన్వీనర్ దుడ్డు వందనం మాదిగ, తదితరులు నివాళులర్పించారు.

ప్రజాసమస్యలపై సిపిఎం బస్సు యాత్ర

ప్రజాశక్తి - రేపల్లె

ప్రజాసమస్యలు పరిష్కారం లక్ష్యంగా సిపిఎం బస్సు యాత్ర చేస్తున్నట్లు సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఎం ఆధ్వర్యంలో అక్టోబరు 29నుంచి నవంబర్ 8వరకు రాష్ట్రంలో ప్రధాన సమస్యల పరిష్కారం కోరుతూ ప్రచారయాత్ర జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు బస్సుయాత్ర బృందాలు పర్యటిస్తున్నట్లు తెలిపారు. అక్టోబరు 29కర్నూలు జిల్లా నుంచి బయలు దేరి నవంబర్ 7న బాపట్ల జిల్లాకి వస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్త సమస్యలుతో పాటు రేపల్లె పట్టణంలోని సమస్యలను తెలియజేయాలని కోరారు. రెండు రోజులపాటు జిల్లాలో సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్రలు ద్వార ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు బిజెపితో అంట కాగుతూ ప్రజా సమస్యలను పక్కన పెడుతున్నరని ఆరోపించారు. ఈ నేపథ్యంలో సిపిఎం నిర్వహించే యాత్రలు ప్రజలోకి వెళ్లాలని కోరారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని కోరారు. అమరావతి రాజధానిగా కొనసాగించాలని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వృత్తిదారులు, సామాజిక సమస్యలు, కార్మిక, విద్యార్థి, నిరుద్యోగ సమస్యలు పరిష్కారం కోసం యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సిపిఎం నాయకులు కెవి లక్ష్మణరావు, జె ధర్మరాజు, డి శ్రీనివాస్, కె ఆశ్వీరాధం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం కార్యదర్శి మణిలాల్

హరికృష్ణకు మంత్రి నాగార్జున సన్మానం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు పచ్చారు హరికృష్ణను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున బుధవారం ఘనంగా సన్మానించారు. పాఠశాలలో పనిచేస్తూ స్కైప్ ద్వారా విద్యార్థుల తో విదేశీ ఉపాధ్యాయులు, విద్యార్థులతో నిరంతరం సంభాషణ చేయిస్తూ విద్యార్థుల్లో ఆంగ్ల బాషపై అవగాహన పెంచేవిధంగా హరికృష్ణ పనిచేస్తుంటారు. దీనిలో భాగంగా సౌత్ కొరియా నుండి పాఠశాలకు గిఫ్ట్ బాక్స్ ఒకటి బుధవారం అందింది. విద్యార్థులకు అవసరమైన బహుమతులు, బిస్కెట్లు, చాక్లెట్లు ఉన్న ఈ బాక్స్‌ను మంత్రి నాగార్జున చేతుల మీదగా ఆవిష్కరించారు. అలాగే సౌత్ కొరియా ఆంగ్ల ఉపాధ్యాయులు సన్ యంగ్ కిం గత మూడేళ్లుగా ఐలవరం ఉన్నత పాఠశాల విద్యార్థులతో సంభాషిస్తూ ఉంటారు. దీంతో ఆమె ఈ గిఫ్ట్‌బాక్స్‌ను పంపించినట్లు హరికృష్ణ వివరించారు. విదేశీ ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడించడం వల్ల ఆంగ్లబాషపై విద్యార్థులకు ఆసక్తి పెరిగిందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అందించే గ్లోబల్ ప్రైజెస్ అవార్డుకు ఎంపికైన 50మందిలో పచ్చారు హరికృష్ణ ఉండటం పాఠశాలకు, నియోజకవర్గానికి గర్వకారణమని మంత్రి నాగార్జున పేర్కొన్నారు. ఈ మేరకు హరికృష్ణను ఆయన అభినందించారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, ఎంపీపీ రావూరి వెంకట లలిత కుమారి, జడ్పిటిసి ఉదయ భాస్కరి, సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ సలీం, వేమూరు ఎఎంసి డైరెక్టర్ జొన్నాదుల కోమలి శరత్, నాయకులు మాచర్ల హేమ సుందరరావు, హెచ్ఎం మాచర్ల మోహనరావు ఉన్నారు.


ఆంగ్ల ఉపాధ్యాయుడు హరికృష్ణను సన్మానిస్తున్న మంత్రి నాగార్జున

న్యాయం చేయాలని దళితుల ఫిర్యాదు

ప్రజాశక్తి - పంగులూరు

సుమారు 40ఏళ్ల క్రితం ప్రభుత్వం ఇచ్చిన భూమిలో తాము సాగు చేసుకుంటూ జీవిస్తుండగా కొంతమంది తమ భూమిలో రోడ్డు వేశారని, ఆ రోడ్డులో తమ భూములు మొత్తం పోతున్నాయని, తమకు న్యాయం చేయాలని మండలంలోని తూర్పు కొప్పెరపాడు దళితులు తహశీల్దారు పద్మావతికి బుధవారం వినతిపత్రం అందజేశారు. తూర్పు కొప్పెరపాడు గ్రామ సర్వే నెంబరు 284లో 19మంది దళితులకు 9ఎకరాలను ఒక్కొక్కరికి 30నుండి 35సెంట్లులోపు భూమిని ప్రభుత్వం40ఏళ్ల క్రితం పంపిణీ చేసింది. ఆ భూమిలో సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఆ భూమి తప్ప వేరే ఆధారం ఏదీ లేదని తహశీల్దారు ఎదుట వాపోయారు. తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పద్మావతి మాట్లాడుతూ తాము వెంటనే ఆ భూమిని పరిశీలిస్తామని చెప్పారు. దళితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దళితులు వేమూరి సునందబాబు, పాలపర్తి అబ్రహం, నూకతోటి ప్రసంగిరావు, పాలపర్తి దశరథ, ఎడ్లూరి శేషయ్య, వేమూరి ప్రకాశం, పాలపర్తి లక్ష్మయ్య, పాలపర్తి సందీప్, పాలపర్తి మస్తాన్, యెహెూషువ, రాంబాబు, మోషే, అద్దేపల్లి కిషోర్, పాలపర్తి అశోక్ ఉన్నారు.


తహశీల్దారుకు వినతి పత్రం ఇస్తున్న బాధిత దళితులు

ప్రతి ఇంటికీ మంచినీటి కొళాయి ఇవ్వాలి

ప్రజాశక్తి - పంగులూరు

ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి ఇచ్చి స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని జలజీవన మిషన్ సెంట్రల్ టీం సభ్యులు జగత్ జిత్ సింగ్ సోది, సిసిర్ బసేర్ కోరారు. మండలంలోని ఆరికట్ల వారిపాలెం, బూదవాడ, కళ్ళంవారిపాలెం, కోటపాడు గ్రామాల్లో సెంట్రల్ టీం బుధవారం పర్యటించింది. గ్రామాల్లో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డిని ఉండేటట్టుగా ప్రజలకు అవగాహన కలిగించాలని అన్నారు. సైడ్ కాలవల్లో మురుగునీరు లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఆయా గ్రామాల్లోని మినరల్ వాటర్ ప్లాంట్లను పరిశీలించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన 5 మాన్ కమిటీ సభ్యులతో మాట్లాడారు. జల జీవన మిషన్ అకౌంట్లను, రికార్డులను ఎలా నిర్వహించాలనేది వివరించారు. కార్యక్రమంలో బాపట్ల ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ విద్యాసాగర్, అద్దంకి డిఈ శ్రీనివాసులు, ఏఈ శివయ్య, జల జీవన మిషన్ ఒంగోలు ప్రాజెక్టు మేనేజర్ సుధీర్, గుంటూరు ప్రాజెక్టు మేనేజర్ కిరణ్ కుమార్, ఒంగోలు జిల్లా కోఆర్డినేటర్లు మోహనరావు, రవి, గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ సంగీత, బాపట్ల జిల్లా జలజీవన మిషన్ కోఆర్డినేటర్ కృష్ణారావు, ఎంపీడీఓ రామాంజనేయులు, ఏఈ రాంకుమార్, ఈఓఆర్డి రాంబాబు పాల్గొన్నారు.


వాటర్ ప్లాంట్ పరిశీలిస్తున్న కేంద్ర బృంధం సభ్యులు


పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఆనందబాబు

ఆనందబాబు పరామర్శ

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని తోకలవారిపాలెం గ్రామానికి చెందిన వీరంకి వెంకటేశ్వర్లు మంగళవారం అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, తోకలవానిపాలెం సర్పంచ్ టి కృష్ణమోహన్ బుధవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వారి వెంట టిడిపి మండల కన్వీనర్ మైనేని మురళీకృష్ణ, టిడిపి కార్యకర్తలు ఉన్నారు.


అభ్యంతరం వ్యక్తం చేస్తున్న స్థల దాతలు

పిల్లల పార్కులో ట్రాన్స్‌ఫార్మరా?

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పిల్లల పార్కు నందు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పెట్టవద్దంటూ స్థలదాత వారసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పెట్టేందుకు విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం పనిచేస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థలదాత వారసులు పిల్లల పార్కులో ట్రాన్స్‌ఫార్మర్ పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ శేఖర్ ఏమైనా ఉంటే విద్యుత్ ఏడి, ఏఈలను సంప్రదించాలని సూచించారు. గతంలో కూడా ఇక్కడ ట్రాన్స్‌ఫార్మర్ పెట్టే ప్రయత్నం చేస్తే కలెక్టర్ ఫిర్యాదు చేసినట్లు పరణం అంజన్న నాయుడు తెలిపారు. పనులను ఆపేది లేదంటూ విద్యుత్ శాఖ అధికారులు తేల్చి చెప్పడంతో ఆయన ఫిర్యాదు చేశారు.


ఆర్థిక సహాయం చేస్తున్న ఫ్రెండ్స్ యూత్

జర్నలిస్ట్ బక్షికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - బాపట్ల

నాలుగు దశాబ్దాల పాటు జర్నలిస్టుగా పనిచేసి వయోభారంతో పాటు పేదరికం, ఆనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ జర్నలిస్ట్ అల్లా బక్షికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో బుధవారం రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేదలను ఆదుకోవడంలో స్వచ్ఛంద సంస్థలు, ఆదర్శ భావాల అభ్యుదయవాదులు ముందుకు రావాలని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు కోరారు. సామాజిక సేవల్లో పనిచేసి అవసరంలో ఉన్న వారిని ఆదుకునేందుకు అవకాశం ఉన్న వాళ్లు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల సురేష్, ట్రెజరర్ జోగి సువర్ణరాజు, యాసం రాజారమేష్, కోటికలపూడి జయరాం పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ● కనిగిరికి చేరుకున్న ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర

ప్రజాశక్తి-కనిగిరి

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ రాజు తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ అనంతపురం నుంచి అమరావతి వరకు ఆయన చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర బుధవారం కనిగిరికి చేరుకుంది. కనిగిరి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ నాయకులతోపాటు, టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. తదుపరి అమరావతి గ్రౌండ్లో నిర్వహించిన దళితుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దళితుల సంక్షేమ మరిచిన వైసీపీ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. కనిగిరి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గం ఇన్‌చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ



కనిగిరిలో ఎమ్మెస్ రాజు సైకిల్ యాత్ర

కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను నిలిపివేసి, రాష్ట్ర అభివృద్ధిని మరిచిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ, బూటకపు హామీలను నమ్మి మరలా మోసపోవద్దని తెలిపారు. దళితుల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని అన్నారు. డాక్టర్ ఉగ్రను కనిగిరిలో అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే తనను గెలిపించినట్లేనని పేర్కొన్నారు. డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ దుర్మార్గపు పాలన చేస్తున్న వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ చైతన్యపరుస్తూ ఎమ్మెస్ రాజు సైకిల్ యాత్రను చేపట్టడం అభినందనీయమని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా, కనిగిరి ప్రాంత అభివృద్ధి కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు ఆయన తెలిపారు. కనిగిరి అభివృద్ధి ఎవరితో సాధ్యమవుతుందో వారికే ఓటు వేసి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, టిడిపి రాచమల్ల శ్రీనివాసరెడ్డి, షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, బారా ఇమామ్, తమ్మినేని వెంకటరెడ్డి, నంబుల కొండయ్య, పాలూరి సత్యం, ఈదర రవికుమార్, చింతలపూడి తిరుపాలు, ఆర్‌వి నారాయణ, ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.



ఆర్‌డిఒను సన్మానిస్తున్న మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్

కనిగిరి ఆర్‌డిఒగా జాన్ ఇర్విన్

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి ఆర్డీవోగా పాలపర్తి జాన్ ఇర్విన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీవోను కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణ రావు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో సత్కరించారు. కనిగిరి ప్రాంతంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేయాలని కోరారు. కనిగిరి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని త్వరితగతన పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆర్డిఒ జాన్ ఇర్విన్ తెలిపారు.

ఎంఆర్‌పిఎస్ జిల్లా కార్యదర్శిగా రాజు

ప్రజాశక్తి-కనిగిరి / పిసి పల్లి



ఎమ్మార్పీఎస్ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, కనిగిరి నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా పీసి పల్లి మండలానికి చెందిన నేలపాటి రాజు రెండు పదవులకు ఎంపికయ్యారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని అన్నారు. జిల్లాలోని మాదిగ, మాదిగ ఉప కులాలను చైతన్యపరిచి ఎస్సీ వర్గీకరణ వచ్చేంతవరకు నిరంతరం పని చేస్తానని ఆయన పేర్కొన్నారు.

స్వయం సహాయక మహిళలకు జీవనోపాధి కల్పించాలి

ప్రజాశక్తి-కనిగిరి

స్వయం సహాయక మహిళలకు జీవనోపాధి కల్పించాలని సమాఖ్య ఏరియా కోఆర్డినేటర్ కత్తి కళ్యాణ్ కోరారు. కనిగిరి మండల సమాఖ్య సమావేశం బుధవారం ఐకెపి కార్యాలయంలో అధ్యక్షురాలు కే నాగలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కత్తి కళ్యాణ్ మాట్లాడుతూ సుస్థిర జీవానోపాధుల స్వయం సహాయక సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి సభ్యులు 26వ తేదీ నుంచి 30వ తేదీ వరకు గ్రామ సంఘాలలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని కోరారు. కొత్తవారిని గుర్తించి వారికి జీవనోపాధిని కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఎం జీవరత్నం, సీసీలు బాషా, సుబ్రమణ్యం, జిలాని, శ్రీనివాసరావు, వజ్రమ్మ, ఎల్‌సి బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కత్తి కళ్యాణ్

సైకిల్ యాత్రను విజయవంతం చేయండి: టిడిపి

ప్రజాశక్తి-పొదిలి

ప్రకాశం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చుండి శ్యామ్ ఆధ్వర్యంలో గురువారం పొదిలిలో జరిగే సైకిల్ ర్యాలీని జయప్రదం చేయాలని పలువురు టిడిపి ఎస్‌సి సెల్ నాయకులు కోరారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు గోడపత్రికను ఆవిష్కరించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సైకిల్ యాత్ర చేపట్టిన రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు ఈ నెల 13వ తేదీన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు అక్రమ అరెస్టును ఎస్‌సి నాయకులు ఖండించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు అఖిల్ వేస్, మార్కాపురం నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షులు బూదాల జాన్ డేవిడ్, పొదిలి మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు జ్యోతి మల్లికార్జునరావు, గాలిముట్టి నరసింహారావు, నాగేశ్వరరావు, సూరయ్య, మత్తయ్య, రాములు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ మాధవరావు

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-కనిగిరి

అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని కనిగిరి పట్టణంలోని ఆల్ఫా, గోమతి స్కూలుకు చెందిన విద్యార్థులతో కనిగిరి పోలీస్ స్టేషన్లో బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి ఎస్‌ఐ మాధవరావు నిర్వహించారు. పోలీస్ స్టేషన్, చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు.



కాంగ్రెస్ ర్యాలీలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

భారత్ జోడో మార్చ్‌తో..

విద్వేష రాజకీయాలకు చరమగీతం

ప్రజాశక్తి-కనిగిరి

గాంధీ మార్గమే ఈ దేశానికి శరణ్యమని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బిఆర్ గౌస్ అన్నారు. భారత్ జోడో యాత్ర ఏడాది పూర్తయిన సందర్భంగా మాజీ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, సమన్వయ కమిటీ సభ్యులు వేల్పుల రాజశేఖర్ ఆధ్వర్యంలో కనిగిరిలోని ప్రధాన విధుల్లో జోడో మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి బిఆర్ గౌస్ మాట్లాడుతూ సత్యం, అహింస ద్వారా దేనినైనా సాధించవచ్చు అని గాంధీజీ నిరూపించారని, అవే విషయాలను కొనసాగిస్తూ భారతదేశంలో పెట్రేగిపోతున్న హింసకు, మహిళలపై జరుగుతున్న దాడులకు, మతాల పేరుతో జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర చేపట్టారని అన్నారు. రాబోయే రోజుల్లో దేశంలో విద్వేషపు ప్రభుత్వానికి చరమగీతం పాడి ప్రజలు అభివృద్ధి వైపు పయనించే రోజులు దగ్గర పడ్డాయని, ఈ దేశానికి ఎప్పటికీ గాంధీ మార్గమే అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రవి, పీసీసీ సభ్యులు పిల్లి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కైపు వెంకట కృష్ణారెడ్డి, సంతనూతలపాడు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుత్తి రాజు, వెలిగండ్ల మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా, నడవ అంకయ్య, బలసాని కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

సుబ్బలక్ష్మమ్మకు బూచేపల్లి నివాళి

ప్రజాశక్తి-దర్శి

తాళ్లూరు మండలం దోసకాయలపాడు గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ యంద్రపల్లి రామిరెడ్డి సతీమణి సుబ్బలక్ష్మమ్మ దశదిన కర్మలో దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పాల్గొన్నారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆ గ్రామ నాయకులు వెంకటరామిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సుబ్బలక్ష్మమ్మకు బూచేపల్లి నివాళి

దొనకొండలో హాస్పిటల్ ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి-దొనకొండ

వెనుకబడిన దొనకొండ ప్రాంతంలో అధునాతన సౌకర్యాలతో అభయ్ హాస్పిటల్‌ను ఏర్పాటు అభినందనీయమని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు వాకా జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. దొనకొండలోని ప్రధాన రహదారిలో ఎర్రగొండపాలేనికి చెందిన వారు ఎంబీబీఎస్ వైద్యులచే అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేసిన హాస్పిటల్‌ను ఎంపీపీ ఉషారాణి, మార్కాపురం ఎంపీపీ బోరెడ్డి అరుణచెంచిరెడ్డి, ముండ్లమూరు ఎంపీపీ సుంకర సునీతా బ్రహ్మారెడ్డి, తహాశీల్దార్ సువర్ణలు హాస్పిటల్‌లో నెలకొల్పిన సౌకర్యాలను రిబ్బన్ కట్ చేసి బుధవారం ప్రారంభించారు. దొనకొండ ప్రాంతంలో నేటివరకు సరైన వైద్యసేవలు అందక గ్రామాల్లోని ప్రజలు పట్టణాల్లోని వైద్యశాలలకు వెళ్లి అన్ని విధాలా ఇబ్బందులు పడుతున్నారని, అభయ్ హాస్పిటల్ నిర్వాహకులు ప్రజలకు సౌకర్యవంతమైన వైద్య సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ, తహాశీల్దారు

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి-దర్శి



మాట్లాడుతున్న తాళ్లూరు ఎంఈఒ సుబ్బయ్య

ఉపాధ్యాయులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులకు ఎప్పటికప్పుడు నూతన పరిజ్ఞానాన్ని అందించాలని తాళ్లూరు ఎంఈఒ సుబ్బయ్య అన్నారు. తాళ్లూరులోని ఎంఈఒ కార్యాలయంలో బుధవారం ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఓరియెంటేషన్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3,6,9వ తరగతులకు ఓరియెంటేషన్ కోర్సులకు సంబంధించిన పరిజ్ఞానాన్ని తెలుసుకోవాలన్నారు. విద్యార్థులకు ప్రస్తుత పరిస్థితుల్లో జరిగే మార్పులను ఎప్పటికప్పుడు అందించాలన్నారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ముందుందని, ఉపాధ్యాయులు దానిని అందిపుచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఒ-2 సుధాకరరావు, రిసోర్సు పర్సన్‌లు నరసింహారావు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కృష్ణా జలాల సాధనకై యుద్ధానికి సిద్ధం కావాలి

- గెజిట్ నోటిఫికేషన్ అమలు జరిగితే రాష్ట్రం ఎడారే
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కృష్ణా జలాల సాధనకై యుద్ధానికి సిద్ధం కావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కృష్ణా జలాల పున:పంపిణీ పై కేంద్ర ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్, ప్రకాశం జిల్లా భవిష్యత్తు, ప్రాజెక్టుపై చర్చ అనే అంశంపై బుధవారం అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్. నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల సమయాలలో జల వివాదాలు రేపి లబ్ధి పొందేందుకు చూస్తుందని ధ్వజమెత్తారు. గతంలో కర్ణాటక ఎన్నికలలో తన స్వార్థం కోసం తుంగభద్ర కు ఉపనదిగా ఉన్న భద్ర నదిపై అప్పర్ భద్ర పేరుతో ఆ ప్రభుత్వం ప్రారంభించగా ఎటువంటి అనుమతులు లేకుండానే ఈ



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య

ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తూ రూ.5,300 కోట్ల రూపాయల నిధులు కేటాయించారన్నారు. దీంతో రానున్న కాలంలో రాష్ట్రం ఎడారిగా మారే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి. కొండారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే ప్రకాశం జిల్లాలో 16 మండలాలకు మాత్రమే సాగర్ నీరు అందుతుందన్నారు. మిగిలి మండలాలని భూగర్భ జలాలపై ఆధారపడే వ్యవసాయం చేస్తున్నాయన్నారు. ఇప్పుడు జిల్లాలో ప్రధానంగా సాగునీటి సమస్య కన్నా తాగునీటి సమస్య అధికంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ రెడ్డి, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ రంగారావు, సిపిఐ (ఎంఎల్)జిల్లా నాయకురాలు లలిత కుమారి, ఒపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకర్, తెలుగు రైతు నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి, డిహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, హనుమారెడ్డి, ఎఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాసిన్, వెంకటేశ్వర్లు, ఎస్.డి.సర్దార్, పివిఆర్.చౌదరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మౌలాలి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కరుణానిధి, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, మహిళా సమాఖ్య జిల్లా నాయకులు విజయ, సిపిఐ జిల్లా నాయకులు అందె నాసరయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, సుబాబుల్ జామాయిల్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె. వీరారెడ్డి పాల్గొన్నారు.

సర్వేకు సిద్ధంగా ఉండాలి

ప్రజాశక్తి-కంభం రూరల్

నవంబర్ 3న నిర్వహించనున్న రాష్ట్ర విద్యా సాధన సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంఇఒ బి.మాల్యాద్రి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే కోసం పాఠశాలల్లో కేటాయించిన ఆయా తరగతుల విద్యార్థులు 100శాతం హాజరయ్యేలా చూడాలన్నారు. నేటి నుంచి మాదిరి ప్రశ్న పత్రాలను సాధన చేయించాలని తెలిపారు. పరీక్షకు సంబంధించిన విధి విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్లు బి.వి.రామకృష్ణ, ఎం.శామ్యూల్, మండలంలో కేటాయించిన అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.


జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు అందజేస్తున్న దృశ్యం

పేద ప్రజలకు వరం 'ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరం లాంటిదని గంజివారిపల్లి సర్పంచ్ దుగ్గెంపూడి సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గంజివారిపల్లి గ్రామంలో ఆయన అధ్యక్షత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దుగ్గెంపూడి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్యం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు 9 రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐటిడిఎ అంబులెన్స్ డ్రైవర్ ఐటిడిఎ వాహనం ద్వారా వివిధ గూడేలకు చెందిన చెంచు గిరిజనులను గంజివారిపల్లికి తరలించి వైద్య చికిత్సల అనంతరం తిరిగి గూడేలకు తీసుకెళ్లారు. ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సూర్య ప్రకాష్, డాక్టర్ నాగభూషణం, డాక్టర్ వెంకటేశ్వర్లు నాయక్, డాక్టర్ శంకర్ నాయక్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబులరెడ్డి, అధికార ప్రతినిధి నర్రెడ్డి వెంకటరెడ్డి, సచివాలయాల కన్వీనర్ జబివుల్లా, పంచాయితీ కార్యదర్శి బాలు నాయక్‌తో పాటు వైద్య, అంగన్‌వాడీ, ఆశా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పెద్దారవీడు

హనుమాన్ జంక్షన్ కుంట ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో చట్లమిట్ట గ్రామంలో బుధవారం ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఇంఛార్జి మేనేజర్ లక్ష్మణ్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్‌పై జరుగుతున్న మోసాల గురించి లబ్ధిదారులకు వివరించారు. బ్యాంక్‌లో మొబైల్ మరియు ఇంటర్‌నెట్ బ్యాంకింగ్, ఈ ఫిక్సింగ్ డిపాజిట్లు, డిజి ఖాతా గురించి, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో ఇస్తున్న వ్యవసాయ లోన్లు, హౌసింగ్ లోన్లు, సీనియర్ సిటిజన్ డిపాజిట్లు, డ్వాక్రా మహిళలకు ఇస్తున్న రుణాల వడ్డీ రేట్లు గురించి ఆమె తెలిపారు. సకాలంలో రుణాలు కట్టిన వారికి మాత్రమే ప్రభుత్వం వారు ఇస్తున్న రాయితీ అందుతున్నది. బ్యాంక్‌లో రిటైల్, వ్యవసాయ, ముద్ర లోన్‌పై ప్రత్యేక క్యాంప్ బ్యాంక్‌లో ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో క్యాషియర్ సాయి తేజస్విని, బ్యాంక్ సిబ్బంది హరి నారాయణ, హర్షవర్ధన్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

27న ప్రత్యేక స్పందన

తిప్పరాంతకం: జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధ్యక్షతన ఈ నెల 27వ తేదీ మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు ప్రత్యేక స్పందన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ కిరణ్ బుధవారం తెలిపారు. ఈ ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కరువు మండలంగా ప్రకటించాలి

ప్రజాశక్తి-పుల్లల చెరువు

వర్షాభావంతో పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో పుల్లలచెరువు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సిపిఎం మండల కార్యదర్శి బొజ్జ వెంకటేశ్వర్లు బుధవారం డిమాండ్ చేశారు. మండలంలో తీవ్ర వర్షాభావం కారణంగా ఖరీఫ్ సీజన్‌లో వేసిన ప్రధాన పంటలు మిర్చి, మొక్కజొన్న, మినుమం,కంది, ఆముదం తదితర పంటలు వర్షాలు లేని కారణంగా పూర్తి గా ఎండిపోతున్నాయని, దీని కారణంగా రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా చిల్లి గవ్వ చేతికి రాక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి స్పందించి పంట, పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలను ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు. తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి పత్తి, కంది పంటలకు ఎకరాకు, రూ.50 వేలు ఆముదము, జొన్న పంటలకు ఎకరాకు రూ.30 వేలు మిరపకు ఎకరాకు రూ.60వేలు నష్టపరిహారం ఇవ్వాలని, త్రాగునీటి సమస్య పరిష్కరించాలని, పనులు లేక ఇప్పటికే గ్రామాల నుంచి సుదూర ప్రాంతాలకు వలసబోతున్నారని, అలా కాకుండా ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని, బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలను మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

టిసిఎస్‌లో అడ్మిన్‌గా శ్రీసాధన విద్యార్థి

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రతిష్టాత్మకమైన బహుళజాతి సంస్థ టిసిఎస్ సంస్థ గత ఆగస్టు నెలలో ప్రకటించిన టిసిఎస్ వెన్యూ కమాండింగ్ ఆఫీసర్ ఉద్యోగ నియామక ప్రక్రియకు మార్కాపురం పట్టణంలోని శ్రీసాధన డిగ్రీ కళాశాలకు చెందిన


షేక్ ఆదాంబాషా

2023 విద్యా సంవత్సరంలో బికాం విభాగంలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఎనిమిది మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మొదటి దశ ఫలితాల్లో షేక్ ఆదాంబాషా ఉద్యోగానికి ఎంపికయ్యారు. టిసిఎస్ సంస్థ నుంచి ఈ మేరకు ఉత్తర్వులు అందినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ బుధవారం వెల్లడించారు. ఈ విధమైన నియామక ప్రక్రియ బికాం విద్యార్థులకు మాత్రమే టిసిఎస్ నిర్వహించడం ప్రథమం అని సమన్వయకర్త ఆర్ పవన్‌కుమార్ అన్నారు. జిల్లా పశ్చిమ ప్రకాశం నుంచి ఉన్నత స్థాయి టిసిఎస్ అడ్మిన్ ఉద్యోగం సాధించిన ఆదాంబాషాను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్, వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీధర్‌కుమార్, కళాశాల ఇన్‌చార్జి డాక్టర్ పిఆర్‌కె ప్రసాద్, పరిశోధనా విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం.శేషుకుమార్, కామర్స్ విభాగ అధ్యాపకులు పి.బాబు, ఒ.ఏడుకొండలు, షేక్ సోబియా, జి.రంగయ్య, కంప్యూటర్ సైన్స్ ఉపన్యాసకులు ఎంవి రాఘవేంద్ర తదితరులు అభినందించారు.

రహదారి నిర్మాణం చేపట్టాలని రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో గుంతలమయమైన చెరువుకట్ట రహదారి నిర్మాణం చేపట్టాలని కోరుతూ మూడవ వార్డు ప్రజానీకం బుధవారం రాస్తారోకో చేపట్టారు. ఈ ఆందోళనకు ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు వేశపోగు సుదర్శన్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు సమీపంలోని డ్రైవర్స్ కాలనీ ప్రజలు రోడ్డు నుంచి వస్తున్న దుమ్ము, ధూళితో ఇబ్బంది పడుతున్నారన్నారు. రహదారిపై అడుగుకో గుంత ఏర్పడినా ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. రహదారి నిర్మాణానికి ఎప్పుడో నిధులు మంజూరైనట్లు ఆర్‌అండ్‌బి అధికారులు చెబుతున్నారే తప్ప... నిర్మాణం మాత్రం చేపట్టలేదన్నారు. రహదారిపై ఏర్పడ్డ గుంతల కారణంగా ప్రజల ప్రాణాలు పోతున్నాయని తెలిపారు. ఇదే మార్గంలో ఒంగోలు, పొదిలితో పాటు మార్కాపూర్ రోడ్డు రైల్వే స్టేషన్‌కు ప్రయాణం చేయాల్సి ఉందని, నిత్యం వేలాది వాహనాలు ఇదే మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయని, ఇంతటి ప్రాధాన్యత కలిగిన రహదారిని అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. రాస్తారోకోతో రాకపోకలు నిలిచిపోవడంతో పట్టణ ఎస్ఐ పి.కోటేశ్వరరావు, రెండవ పట్టణ ఎస్ఐ సువర్ణ, మార్కాపురం రూరల్ ఎస్ఐ ఎం.వెంకటేశ్వరనాయక్‌లు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తాత్కాలికంగా రహదారిని మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు.

సగిలేరు వాగు మరమ్మతులపై నిర్లక్ష్యం ఎందుకు ?

ప్రజాశక్తి-గిద్దలూరు

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ వైసిపి దుర్మార్గాలను ఎండగట్టేందుకు పట్టణంలోని 7వ వార్డు మరియు 13వ వార్డుల్లో స్థానిక టీడీపీ నాయకులు బిల్లా రమేష్ యాదవ్, వేముల పాటి చంటి, టౌన్ అధ్యక్షులు సయ్యద్ వలి ఆధ్వర్యంలో నిర్వహించిన "బాబుతో నేను" కార్యక్రమంలో పాల్గొన్న ముత్తుముల అశోక్ రెడ్డి వార్డుల్లో ఇంటింటికి తిరిగి కరపత్రాలను మహిళలకు ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ గిద్దలూరు పట్టణ ప్రజల ప్రధాన సమస్య అయిన సగిలేరు వాగు మరమ్మతులకు తెలుగుదేశం హయాంలో నిధులను మంజూరు చేస్తే, నాలుగున్నర ఏళ్ళ కాలంలో ఒక్క అడుగు కూడా ముందుకు సాగనివ్వలేదని ప్రజా సమస్యల పట్ల వైసీపీ ప్రభుత్వానికి నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జెడ్పిటిసి మధుసూదన్ యాదవ్, కొంగలవీడు నాయకులు భూపాల్ యాదవ్, చిన్న శ్రీను, శేషగిరి, సర్పంచ్ రామసుబ్బారెడ్డి, శ్రీను, టీడీపీ సీనియర్ నాయకులు కొండయ్య యాదవ్, టిఎన్టీయూసి నియోజకవర్గ అధ్యక్షుడు బాల చెన్నయ్య, బీసీ నాయకులు మహానంది యాదవ్ పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-తర్లుపాడు

ఎండిపోతున్న పంటలను కాపాడాలని, రైతులకు పంట నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని, మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యేర్వ పాపిరెడ్డి, గుమ్మా బాలనాగయ్యలు డిమాండ్ చేశారు. బుధవారం వారు తర్లుపాడు మండలంలో పర్యటించి రైతులు సాగు చేసిన కంది, మిరప, పొగాకు, మినుము పంటలను పరిశీలించారు. వర్షాలు లేక పంటలన్నీ ఎండిపోతున్నాయని రైతులు వారు దృష్టికి తెచ్చారు. కౌలు రైతులకు కౌలు కూడా రావడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోలగట్ల సత్యనారాయణరెడ్డి, పిన్నిక ఆవులరాజు, యేర్వ వీరారెడ్డి, వెన్నా కోటయ్య తదితరులు పాల్గొన్నారు.


పులి పాద ముద్రలు

పొలాల్లో పెద్ద పులి సంచారం

అర్థవీడు: మండలంలోని బొల్లుపల్లి గ్రామంలో రాత్రి వేళలో పెద్దపులి వ్యవసాయ పొలాలలో సంచరిస్తున్నట్లు తెలుస్తుంది. పొలాల్లో పులి పాదముద్రలను రైతులు గుర్తించారు. రాత్రివేళలో పొలాలకు వెళ్లాలంటే రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. వెంటనే అటవీశాఖాధికారులు స్పందించి తమను పులు నుంచి కాపాడాలని గ్రామ రైతులు కోరుతున్నారు.

అవకాశవాదిని ఓడిద్దాం

జగనే ఎందుకు కావాలి సభలో కృష్ణ చైతన్య

ప్రజాశక్తి - పంగులూరు

ఐదేళ్లకోసారి పార్టీని మార్చి నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట ముంచే జంపు జిలానీనీ వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడిద్దామని వైసిపి ఇన్చార్జి, శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం బుధవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించారు. శాసన సభ్యుడు గొట్టిపాటి రవి కుమార్‌ను ఉద్దేశించి పరోక్షంగా మాట్లాడారు. 2009, 2014 ఎన్నికల్లో ఇక్కడ ఇద్దరు నాయకులు మధ్య సఖ్యత లేక మూడో వ్యక్తిగా గెలిచాడని అన్నారు. 2019లో కూడా ఒక నాయకుడు వైసిపికి సహకరించకపోవడంతో మళ్లీ అతనే గెలిచాడని అన్నారు. అయితే ఈసారి ఆ నాయకుడు కూడా మన పార్టీలోనే ఉన్నాడని అన్నారు. అందరం కలిసి కట్టుగా జంపు జిలానీని ఓడించాలని అన్నారు. ఇక్కడున్న నాయకుల్లో సమన్వయం లోపించడం వల్లే అతను గెలిచేవాడిని అన్నారు. లేకుంటే ఎప్పుడో ఓడిపోయేవాడని అన్నారు. మన మధ్య ఎన్ని పొరపొచ్చలున్నా ఈసారి ఐక్యంగా నిలబడి వైసీపీ జెండా ఎగురువేయాలని కోరారు.


సభలో మాట్లాడుతున్న వైసిపి ఇన్‌చార్జి కృష్ణచైతన్య

జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. నవంబర్ 1నుండి జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమం మొదలవుతుందని అన్నారు. గ్రామాల్లో వైసిపి జెండా ఎగురువేయాలని అన్నారు. ఇప్పటి నుండే గ్రామాల్లో జెండా దిమ్మలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. 2014నుండి 2019వరకు గత టిడిపి ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి సంక్షేమాన్ని అందించింది, వైసీపీ అధికారానికి వచ్చిన 2019నుండి 2024వరకు ఎలాంటి సంక్షేమం అందించిందనేది ప్రజలకు తెలిసే విధంగా వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికి తిరిగి ప్రజలకు చెప్పాలని కోరారు. జగనన్న ప్రభుత్వం ప్రజలకు ఎంతో అవసరమో తెలపాలని అన్నారు. ఈ సందర్భంగా ఇచ్చే కరపత్రంలో పది ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆ పది ప్రశ్నలకు సమాధానం అడిగి అందులో నమోదు చేయాలని కోరారు. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ కార్యకర్తల్లో ఐక్యత పెరగాలని అన్నారు. కార్యకర్తలు, నాయకులు మధ్య చిన్న చిన్న సమస్యలు ఉన్నప్పటికీ అందరం కలిసికట్టుగా ఎన్నికల్లో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ఎర్ర శ్రీనివాసరెడ్డి, వైసిపి జిల్లా ప్రచార కన్వీనర్ జంపాన్ని రవిబాబు, వైసిపి జిల్లా నాయకుడు పులికం కోటిరెడ్డి, నాయకులు జాగర్లమూడి వెంకటరావు, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయని వెంకట సుబ్బారావు, ఎంపీపీ తేళ్ల నాగమ్మ, జడ్పిటిసి రాయిని ప్రమీల, బీసీ సెల్ మండల కన్వీనర్ చక్రవరం భాస్కరరాజు, గాదె బ్రహ్మారెడ్డి, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ సంధిపోగు రవీంద్ర, జెసిఎస్ కన్వీనర్ రఘురామిరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాసిం పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఇంటి వద్దకే వైద్యం


జగనన్న సురక్ష కిట్లు పంపిణీ చేస్తున్న చీరాల వైసిపి నేతలు

ప్రజాశక్తి - చీరాల

ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఇంటికి వైద్య సేవలు అందిస్తోందని, ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ నేతాజీ కోరారు. వైసిపి ఇంచార్జి కరణం వెంకటేష్ సూచనలతో మండలంలోని పాత చీరాల సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, మాజీ ఎంపీపీ గవిని శ్రీనివాసరావు, వైసిపి అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, పిఏసిఎస్ అధ్యక్షులు బోయిన కేశవులు, ఆర్బికె ఛైర్మన్ కావూరి రమణరెడ్డి, జెసిఎస్ అధ్యక్షుడు బుర్ల సాంబశివరావు, మాజీ వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నల్లబోతుల రాజ్‌కుమార్, వైసిపి జిల్లా కార్యదర్శి బండారు శివపార్వతి, దుడ్డు మార్కు బాబు, పర్వతనేని శ్రీనివాసరావు, షేక్ ఆజాద్, పిట్టు పోలయ్య, బక్క శివప్రసాదరెడ్డి, కోడూరి అంజిబాబు, బక్క అద్దంకిరెడ్డి, బక్కా శివనాగులరెడ్డి, ముచ్చు దేవేందరరావు, బోయిన బాజీరెడ్డి, ఆసాది దశరధరామిరెడ్డి, కుంచాల రత్నారెడ్డి, పుల్లారెడ్డి, ఆసాది సాంబశివారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనిల్ పాల్గొన్నారు.

పర్చూరు : మండలంలోని పోతుకట్లలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరం బుధవారం నిర్వహించారు. శిభిరంలో 352మందికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని సర్పంచ్ టి క్రీస్తు ఆచారి ప్రారంభించారు. డాక్టర్లు పి మైత్రేయి, ఎం గౌతమ్, కమలాకర్, యశోవర్ధన్, నాగరాజులు వైద్య సేవలందించారు. శిబిరంలో ఎంపిడిఒ వి ప్రద్యుమ్న కుమార్, ఎంఇఒ వెంకటరామయ్య, పంచాయతి కార్యదర్శి పున్నారావు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షలో వసతులేవీ...

వీల్ చైర్ లేక ఎంట్రన్స్ లోనే కూర్చుండిపోయిన దివ్యాంగ మహిళ

ప్రజాశక్తి - వేటపాలెం

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో కనీస సౌకర్యాలు కల్పించలేదు. మండలంలోని దేశాయపేట సచివాలయం పరిధిలో స్థానిక ట్రిపుల్ కె స్కూల్ నందు బుధవారం వైద్యశిభిరం నిర్వహించారు. పాఠశాల ఆవరణంతా ఇసుకతో నిండిపోయి ఉండటంతో దివ్యాంగులు, వృద్ధులు నడవడానికి ఇబ్బంది పడ్డారు. దుమ్ము లేగవకుండా కనీసం నీళ్లుకూడా చల్లలేదు. మేరీ అనే దివ్యాంగ మహిళ శిబిరం వద్ద ఇసుకలో నడవలేక ముఖద్వారం వద్దనే కూర్చుండిపోం యింది. వికలాంగురాలిని భుజాల మీద మోసుకురావడం చూపరులను కలవర పెట్టింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దివ్యాంగులకు, వృద్ధులకు వీల్ చైర్స్ ఏర్పాటు చేయాల్సి ఉంది. గత నెల 30నుండి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరాలలో ఎక్కడా వీల్ చైర్స్ ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యంగా కనిపిస్తుంది. మరుగుదొడ్ల వద్ద పంచాయతీ సిబ్బంది కుర్చీలు


జగనన్న సురక్ష మందులు పంపిణీ చేస్తున్న పోతుల సునీత

వేసుకొని కూర్చోవడంతో మహిళలు వెళ్ళటానికి ఇబ్బంది పడ్డారు. 362ఓపిలు నమోదైనట్లు సచివాలయ సెక్రటరీ పృథ్వి తెలిపారు. ఎమ్మెల్సీ పోతుల సునీత వైద్య శిబిరాన్ని సందర్శించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పోతుల సురేష్, ఎంపీడీఓ చింతల రూపమ్మ, పంచాయతీ కార్యదర్శి మందలపు శ్రీనివాసరావు, డాక్టర్లు సురేంద్ర, జయకుమార్ పాల్గొన్నారు.

నిజం గెలవాలి

సైకిల్ యాత్రలో వేగేశన నరేంద్ర వర్మ

ప్రజాశక్తి - కర్లపాలెం

చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి 47రోజులైన నయాపైసా అవినీతిని వైసిపీ ప్రభుత్వం నిరూపించలేక పోయిందని టిడిపి ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా నిజం గెలవాలి – సైకిల్ యాత్రను కర్లపాలెం మండలం ఎంవి రాజుపాలెం పెట్రోల్ బంక్ వద్ద నుండి ఆయన ప్రారంభించారు. సత్యవతిపేట వరకు టిడిపి నాయకులతో కలిసి సైకిల్ యాత్ర చేశారు. మార్గమధ్యంలో బాబుతో నేను కరపత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల తర్వాత స్కిల్ డెవలప్మెంట్‌లో సిఎం జగన్మోహన్ రెడ్డి నెంబర్ వన్ అవార్డు తీసుకున్నది మరిచిపోయారాని ప్రశ్నించారు. 47రోజులు గడుస్తున్న చంద్రబాబుపై ఏ ఒక్క కేసు కూడా నిరూపించలేకపోయారని అన్నారు. కేవలం రాజకీయ కక్షతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. త్వరలోనే చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సందర్భంగా గణపవరం పంచాయతీ, చిన్నపులుగు వారి పాలెనికి చెందిన వైసీపీ యువకులు టిడిపి కండవాలు కప్పుకుని టిడిపిలో చేరారు.


కండువాలో వేసి టిడిపిలోకి ఆహ్వానిస్తున్న నరేంధ్రవర్మ

'ఏలూరి' పల్లెయాత్ర

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలనలోని గన్నవరం గ్రామంలో మన పల్లెకు మన ఏలూరి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మొదట ఎంఎల్ఎ ఏలూరి సాంబ శివరావు నల్లకుంటను పరిశీలించారు. ఆకుంట లోని నీటితో సాగు చేసిన మిర్చి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. గ్రామంలోని సాయిబాబ గుడిలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. టిడిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు తప్పు అని ఒక్క రైతు చెప్పినా తాను ముక్కు నేలకు రాస్తానని అన్నారు. వైసిపి అధికారానికి వచ్చిన తర్వాత రైతులకు కష్టాలు తప్పలేదన్నారు. వ్యవసాయం చేసుకునే వీలు లేకుండా పోయిందన్నారు. ముందు చూపులేని కారణంగానే సాగునీటి సమస్య ఎదరైందని అన్నారు. ప్రతిపక్ష నేతలపైన, ప్రశ్నించేవారిపై కక్షసాధింపు చర్యలపై ఉన్న శ్రద్ధ రైతులు, ప్రజల సమస్యలపై లేదని అన్నారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని అన్నారు.


పల్లె యాత్రలో ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు


రోటరీ అధ్యక్షులు హనుమంతరావు, జగదీశ్వరరావు

నేడు ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి - పంగులూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు, నీటి పరీక్షా కేంద్రం ప్రారంభం నేడు (గురువారం) జరుగుతుందని రోటరీ అధ్యక్షులు కరణం హనుమంతరావు, మాజీ అధ్యక్షులు పెంట్యాల జగదీశ్వరరావు బుధవారం తెలిపారు. రిటైర్డ్ వీడిఓ పెంట్యాల వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు పెంట్యాల జగదీశ్వరరావు, భార్య అనురాధ ఆర్థిక సహకారంతో భూసార పరీక్షలు, నీటి పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కేంద్రాన్ని రోటరీ గవర్నర్ డాక్టర్ బూసిరెడ్డి శంకరరెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య, రోటీరియన్‌లు అన్నే రత్నప్రభాకర్, తాళ్ల రాజశేఖరరెడ్డి, శివన్నారాయణ, కొల్లా సింగారావు, ఇంటూరి ఆంజనేయులు, పంగులూరు సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం రామారావు, జడ్పిటిసి రాయని ప్రమీల వెంకటసుబ్బారావు, చిలుకూరి శ్రీధర్ పాల్గొంటారని తెలిపారు.


టిటిడి కళ్యాణ మండపానికి శంకుస్థాన చేస్తున్న బ్రహ్మారెడ్డి

కల్యాణ మండపానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నూతలపాడులో రూ.2కోట్ల నిధులతో నిర్మించ తలపెట్టిన టిటిడి కల్యాణ మండపం నిర్మాణానికి మార్కెటింగ్ సహకార శాఖ రాష్ట్ర సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. టిటిడి కల్యాణ మండపం నిర్మాణానికి నూతలపాడుకు చెందిన కల్యాణ మండప నిర్మాణ కమిటీ సభ్యులు రూ.50లక్షలు విలువ చేసే ఎకరం స్థలాన్ని విరాళంగా అందించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కుర్రి బాపిరెడ్డి, ఉపాధ్యక్షులు వల్లభరెడ్డి రామకృష్ణారెడ్డి, కార్యదర్శి భవనం రాజగోపాలరెడ్డి, మనుబోతు వెంకటరెడ్డి, కంభంపాటి నరసింహారావు, సభ్యులు ఆకుల సిద్దయ్య, పోలూరి శివారెడ్డి, పమ్మి వెంకటరెడ్డి, ప్రభాకరరెడ్డి, కంభంపల్లి రాఘవ, యర్రం లక్ష్మారెడ్డి, యర్రం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి క్రీడా జట్ల ఎంపిక

ప్రజాశక్తి - బాపట్ల

ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 19 బాల, బాలికల జిల్లా క్రీడా జట్ల ఎంపిక ఈనెల 26నుండి నిర్వహించనున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ కోటేశ్వరి బుధవారం తెలిపారు. 26న పెన్సింగ్, సైక్లింగ్ క్రీడా పోటీలు కర్లపాలెం మండలం చింతయపాలెం జెడ్‌పిహెచ్ పాఠశాలలో జరుగుతాయని తెలిపారు. సాఫ్ట్ టెన్నిస్ పోటీలు తాడికొండ శ్రీ సత్యసాయి హైస్కూల్లో, 27న రోల్ బాల్, లాన్ టెన్నిస్ గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో, క్రికెట్ , యోగా సత్తెనపల్లి వృందా మహిళా జూనియర్ కళాశాలలో, 28న హాకీ క్రీడను నందిగామ జెడ్‌పిహెచ్ పాఠశాలలో, 30న ఖోఖో అమరావతి ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తారని తెలిపారు. ఫెన్సింగ్ క్రీడా జట్ల ఎంపికకు హాజరయ్యే క్రీడాకారులు ఎలక్ట్రానిక్ ఫిస్ట్ కు అనుగుణంగా వ్యక్తిగత ఎక్యుప్ మెంట్‌తో హాజరు కావాలని తెలిపారు.

బతుకమ్మ ఊరేగింపు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక ఆనుమల్లిపేట శ్రీ మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద 56వ బ్రతుకమ్మ ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. తీర్థప్రసాదాలకు సహకరించిన కోడూరి కిరణ్‌కు అభినందనలు తెలిపారు. అన్న ప్రసాదానికి మాలేపాటి లక్ష్మీ తులసి, కోడూరి ఫణి సహకరించారు.

కరణం వెంకటేష్‌కు బాలినేని పరామర్శ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

వైసిపి చీరాల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు ఇటీవల చీరాల మండలం బోయినవారిపాలెం వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. హైదరాబాద్ యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వెంకటేష్ బాబును మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి బుధవారం పరామర్శించారు. ఆయనఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాస రెడ్డి ఆకాంక్షించారు.


కరణం వెంకటేష్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బాలినేని

కరణంకు తాటిపర్తి పరామర్శ

శింగరాయకొండ : వైసిపి చీరాల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు ఇటీవల రోడ్డు ప్రమాదం గాయపడ్డాడు. హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.అందులో భాగంగా శింగరాయకొండకు చెందిన వైసిపి నాయకుడు తాటిపర్తి చంద్రశేఖర్ బుధవారం వెంకటేష్ బాబును పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలు సుకున్నారు.

విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు పోటీలు

ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

సమాజం, పోలీసులు, చట్టాలపై విద్యార్థులకు అవగాహన పెంపొందించడానికే వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా సమసమాజ నిర్మాణం, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర, మహిళలు, పిల్లల రక్షణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు, అమలు చేస్తున్న చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. లైంగిక వేధింపుల నుంచి మహిళలు మరియు పిల్లల రక్షణ - సామాజిక పాత్ర అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 31 వరకూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. విజేతలకు బహుమతులు అందజే యనున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థి దశ నుంచే సమాజం, పోలీస్ వ్యవస్థ, చట్టాలపై విద్యార్థులకు అవగాహన పెరుగుతుందన్నారు. తద్వారా బాధ్యతమైన పౌరులుగా ఎదిగి భవిష్యత్తులో సమ సమాజాన్ని స్థాపిస్తారన్నారు. పోలీసులు, సమాజం పట్ల స్ఫూర్తిదాయకంగా ఉంటారని ఎస్‌పి తెలిపారు.


వ్యాసరచన పోటలకు హాజరైన విద్యార్థినులు

శింగరాయకొండ : పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా శింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ ఎస్ఐ టి.శ్రీరామ్ పర్యవేక్షణలో స్థానిక జిల్లా పరిషత్ బాలికలహైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థినులకు లైంగిక వేధింపుల నుంచి స్త్రీలు మరియు పిల్లల రక్షణ- సామాజిక పాత్ర అనే అంశంపై బుధవారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె.మహాలక్ష్మి, ఉపాధ్యాయురాలు జి.కష్ణవేణి, ఎఎస్ఐలు మహబూబ్‌బేగ్, షేక్ మహబూబ్ బాషా, శింగరాయకొండ-4 సచివాలయ మహిళా పోలీస్ పి.భారతి తదితరులు పాల్గొన్నారు.

27న మాగుంట పర్యటన

ఒంగోలు కలెక్టరేట్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈనెల 27న పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఉదయం 8 గంటలకు తన కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 10 గంటలకు స్థానికంగా జరిగే కార్యక్రమాలకు హాజరవుతారు. 11.30 గంటలకు తన కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 4.30 గంటలకు ఒంగోలు తహశీల్దారు కార్యాలయం వద్ద ఉన్న సబ్ ట్రెజరీ కార్యాలయంలో లిఫ్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రకాశం క్రికెట్ లీగ్ టి10 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా బహుమతుల ప్రదానోత్సవంలో పాల్గొంటారు. రాత్రి 7.30 గంటలకు దర్శి నియోజకవర్గం లోని తాళ్ళూరులో సరస్వతీ హైస్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న శ్రీ సరస్వతి విద్యా సంస్థల చైర్మన్ ఆవుల వెంకట రమణారెడ్డి కుమారుడి వివాహ కార్యక్రమానికి హాజరవుతారు.

రహదారి ప్రమాదాల నివారణకు కృషి

కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రహదారి ప్రమాదాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. గత నెలలో జరిగిన రహదారి భద్రతా కమిటీ సమావేశంలో చేసిన సూచనలు, వాటిపై తీసుకున్న పనుల పురో గతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. అందులో భాగంగా చీమకుర్తి క్వారీల నుంచి గ్రానైట్ ఓవర్ లోడ్ తో వెళుతున్న వాహనాలను గుర్తించి కట్టడి చేయాలన్నారు. వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు.చీమకుర్తి నుంచి ఒంగోలు వచ్చే భారీ వాహనములను కర్నూల్ రోడ్ జంక్షన్ నుండి గుంటూరు రోడ్డు వైపు నుండి కిమ్స్ హాస్పిటల్ జంక్షన్ మీదుగా నేషనల్ హైవే వైపు వెళ్ళేలా అనుమతి ఇచ్చారు. ఈ సమావేశంలో ఉపరవాణా కమిషనర్ ఆర్. సుశీల, ట్రాఫిక్ డిఎస్‌పి ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి అధికారులు, డిఎం,హెచ్‌ఒ డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి, జిజిహెచ్ అధికారులు నేషనల్ హైవేస్, ఆర్టీసీ అధికారులు, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ బేబీరాణి, ఎన్‌జిఒలు, మోటార్ వాహన తనిఖీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్

వారాబంది విధానంతో

ఆయకట్టు చివరి భూములకు నీరు : కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

వారాబంది విధానంతో ఆయకట్టు చివరి భూములకు సైతం నీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా ఆదేశించారు. జలవనరుల శాఖ, అనుబంధ శాఖల అధికారులతో స్థానిక స్పందన సమావేశ మందిరంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కష్ణా పశ్చిమ డెల్టా ద్వారా విడుదలవుతున్న నీరు సద్వినియోగం అయ్యేలా అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు. కష్ణా పశ్చిమ డెల్టా పరిధిలో బాపట్ల జిల్లాలో 3.84 లక్షల ఎకరాల భూమి సాగులో ఉందన్నారు. ప్రస్తుతం 4 వేల క్యూసెక్కుల నీరు వారాబంధీ విధానంలో గుంటూరు, బాపట్ల జిల్లాలకు విడుదల చేసినట్లు తెలిపారు.

గుంటూరుకు 5 రోజులు, బాపట్ల జిల్లాకు 5 రోజుల చొప్పున నీరు వస్తుందన్నారు. పశ్చిమ కాలువ పరిధిలోని భూములన్ని తడిచేలా చూడాలన్నారు. నిజాంపట్నం కెనాల్ కింద 70 వేల ఎకరాలకు నీరందాలంటే పిట్టలవాని వారిపాలెం వద్ద నుంచే వారాబంధీ విధానం చేపట్టాలన్నారు. చీరాల కెనాల్ కింద 72,180 ఎకరాల భూములలో ఆరుతడి పంటలకైనా నీరందేలా చూడాలన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వరి పంట సాగుకు అవసరమైన నీరు లేనందున ఆరుతడి పంటలు వేసుకునేలా రైతులను చైతన్యపరచాలన్నారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ కార్యనిర్వాహక ఇంజినీరు బి.మురళీకష్ణ, కష్ణా పశ్చిమ డెల్టా ఇఇ మల్లికార్జున్, పంట కాలువల ఇఇ వెంకటరత్నం, ఎపిడబ్ల్యుఐడిసి ఇఇ హజరతయ్య, గుంటూరు ఇఇ ప్రసాద్, డిఇలు ఎఇలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

అధికారులతో ఇఆర్‌ఒ సమీక్ష

ప్రజాశక్తి -కొండపి

ఓటరు ముసాయిదా జాబితాను బిఎల్‌ఒల దగ్గర అందుబాటులో ఉంటుందని ఇఆర్‌ఒ నారథముని తెలిపారు. మండల అధికారులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఆర్‌ఒ మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితా బిఎల్‌ఒలతో పాటు రాజకీయ నాయకుల వద్ద కూడా నకలు ఉంటుందని తెలిపారు. ఈ నెల 27న ముసాయిదా విడుదల చేయనున్నట్లు తెలిపారు. జాబితాలో మార్పులు, చేర్పులు తొలగింపుల కోసం డిసెంబర్9వ తేది వరకూ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 26లోపు దరఖాస్తులు విచారణ జరిపి 2024 జనవరి 5న తుది ఓటరు ముసాయిదా జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల తహశీల్దారు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

3న ఎస్ఇఎఎస్ పరీక్షలు

ప్రజాశక్తి -చీమకుర్తి

మండలంలో ఎంపికైన పాఠశాలల్లో నవంబర్ 3న ఎస్ఇఎఎస్ సర్వే(స్టేట్ ఎడ్యుకేషనల్ ఎచ్చీవ్‌మెంట్‌సర్వే)ను కుట్టుదిట్టంగా నిర్వహించాలని ఎంఇఒ- 2 శివాజీ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో 3,6,9 తరగతుల విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. పరీక్షలు ఎఎంఆర్ షీట్ల రీతిలో ఉంటుందన్నారు.పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిపారు. పరీక్షాపత్రాలు నవంబర్ 3న ఆయా పాఠశాలకు చేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్సుసర్సన్ బండి శ్రీనివాసరావు. స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

'ఈ క్రాప్'పై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని చేకూరపాడు గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంఘ సభ్యులు, రైతులకు జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు సబ్ డివిజన్ ఎడిఎ రమేష్‌బాబు ప్రతి రైతు తాము సాగు చేసిన పంటల వివరాలను ఈక్రాప్ లో నమోదు చేయించుకోవాలన్నారు. తద్వారా ప్రకతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్టం పరిహారం, పంటల బీమా పొందటానికి అర్హులని తెలిపారు. ఎఒ పి. వెంకటరావు మాట్లాడుతూ ఈ నెల చివర నుంచి శనగ విత్తనాలు 40 శాతం రాయితీపై రైతులకు అందజే యనున్నట్లు తెలిపారు. జిల్లా వనరులకేంద్రం వ్యవసాయశాఖ అధికారి వీరగంధం వెంకటశేషమ్మ మాట్లాడుతూ శనగలో ఎండు తెగులు రాకుండా ట్రైకోడెర్మా విరిడి 10 గ్రాములు లేదా ఎవెరగోల్డ్ 1 మిల్లీలీటరు చొప్పున కిలో విత్తనాలను విత్తనశుద్ధి చేయాలన్నారు. మిరపలో తామర పురుగు మరయు ఇతర రసం పీల్చేపురుగు అరికట్టటానికి బులుగు, పసుపు రంగు జిగురు అట్టలను ఎకరానికి 20 వంతున ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖాధికారి ప్రత్యూష, గ్రామ సర్పంచి రమేష్ బాబు, వ్యవసాయ సహాయకుడు సాయి రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎడిఎ రమేష్‌బాబు